ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసంపై చర్చ

విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్

స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్

➤ 2వ పేజిలో..

THURSDAY 12TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 339 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 12 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 339 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

- రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- సిఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్,మార్చి11(అక్షరం న్యూస్) తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం


- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి



ఖమ్మం,మార్చి11(అక్షరం న్యూస్) కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూ డదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలం దరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడం తో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటి కప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరిం చారు. పేదల నిస్సహాయతను మిగతా 2వ పేజిలో..

# లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

- మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ
- రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ
- విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా
- స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు
- ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా



న్యూఢిల్లీ,మార్చి11(అక్షరం న్యూస్) లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో

➤ మిగతా 2వ పేజిలో..

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిసంశన

**తృణమూల్ కాంగ్రెస్ తీర్మానం..180 మంది సంతకాలు**



న్యూఢిల్లీ,మార్చి11 (అక్షరం న్యూస్) పార్లమెంటు రెండో దఫా బడ్జెట్ సమావేశాలు మరోసారి వేడెక్కనున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టనుంది. విపక్ష 'ఇండియా' కూటమికి చెందిన 180 మంది ఎంపీలు ఇందుకు సంబంధించిన నోటీసుపై సంతకాలు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీరిలో 120 మంది లోక్‌సభ ఎంపీలు, 60 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.ప్రతిపాదిత అభిశంసన తీర్మానంలో సీఈసీపై తృణమూల్ కాంగ్రెస్ పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగించుకోకుండా చేశారనేది ఆయనపై మెదటి ఆరోపణ. మార్చి 10వ తేదీన సమావేశమయ్యేందుకు ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన టీఎంసీ నేతల పట్ల

➤ మిగతా 2వ పేజిలో..

# ఆ ఇద్దరూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే


- కడియం, దానంలకు క్లీన్‌చిట్
- వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు
- తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ



హైదరాబాద్, మార్చి11 (అక్షరం న్యూస్) పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి

➤ మిగతా 2వ పేజిలో..

# స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



- ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్‌పై బండి సంజయ్

హైదరాబాద్,మార్చి11 కడియం శ్రీహరి, దానం నాగేందర్ లపై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో.. శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంత కంటే పాపమని బండి సంజయ్

➤ మిగతా 2వ పేజిలో..



# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

**కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్**

హైదరాబాద్,మార్చి11 పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వా మ్యంపై బహిరంగ దాడి అని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షు డు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ➤ మిగతా 2వ పేజిలో..

# అవినీతి డిఎంకెను సాగనంపాల్సిందే



- తమిళనాడు అభివృద్ధి కోసం వేలకోట్ల నిధుల వెచ్చింపు
- తిరుచారపల్లి సభలో ప్రధాని మోడీ

తిరుచిరాపల్లి,మార్చి11 తమిళనాడులో కేంద్రం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోందని, ఇదే విషయం గతంలోనూ తాను చెప్పడం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అవినీతి డీఎంకే పాలనకు ఉద్వాసన పలకాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నట్టు చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో తిరుచిరాపల్లిలో బుధవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. 'గత పర్యాయం తిరుచ్చి వచ్చాను. అప్పుడు రూ.20,000 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించాను. కొద్దిరోజుల క్రితం మదురైలో పర్యటించాను. రూ.4,400 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టాం. ఈరోజు రూ.5,600 కోట్ల ప్రాజెక్టులకు సంబంధించిన

➤ మిగతా 2వ పేజిలో..

# లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

➢ మొదటి పేజీ తరువాయి

వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదని అమిత్ షా అన్నారు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. స్పీకర్ స్థానం దిశగా ప్రతిపక్షసభ్యులు పేపర్లు విసిరారు. అందరూ లోక్‌సభ నిబంధనలు పాటించాలి. సభలో ఎలా మాట్లాడాలో థరూర్ నేర్పించాలి. కాంగ్రెస్ నేతలకు థరూర్ ఎందుకు హిత బోధ చేయరని అన్నారు. కాంగ్రెస్ నిబంధనలు పార్లమెంటును నడపజాలవు. తప్పులు సరిదిద్దుకొనేందుకు ప్రతిపక్షాలకు అవకాశం వచ్చిందని అమిత్ షా అన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపరచడమే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. 'స్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిసంశన

➢ మొదటి పేజీ తరువాయి

సీఈసీ అనుచితంగా ప్రవర్తించారనేది రెండో ఆరోపణ. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేశారనేది మూడో ఆరోపణ. అభిశంసన తీర్మానాన్ని ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టాలని, ఈనెల 12న కానీ, 13న కానీ నోటీసు విపక్ష కూటమి తీర్మానాన్ని ఆమోదించినట్లయితే అభిశంసన ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కొంటున్న తొలి సీఈసీ కూడా జ్ఞానేశ్ కుమార్ అవుతారు. 1990లో అప్పటి సీఈసీ టీఎన్ శేషన్, 2006లో నవీన్ చావ్లాపై అభిశంసన తీర్మానం పెట్టాలనే చర్చలు జరిగినప్పటికీ అవి కార్యరూపంలోకి రాలేదు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన తరుణంలో హడావిడిగా పశ్చిమబెంగాల్‌లో ఎస్‌ఐఆర్ ప్రక్రియను చేపట్టడాన్ని మొదట్నించీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారు. ఓటర్ల జాబితా రివిజన్ ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు జరిగాయంటూ ఈసీకి ఈవారం మొదట్లో టీఎంసీ లేఖ రాసింది. లక్షలాది మంది అర్హులైన ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగించారని సీఎం ఆరోపించారు. ఎస్ఆర్ఐ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం ఓటర్ల తుది జాబితాను ఫిబ్రవరి 28న ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. 5,46,053 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై మమతా బెనర్జీ నిరసనలకు దిగారు. కాగా, సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో 100 మంది ఎంపీలు, రాజ్యసభలో 50 మంది ఎంపీలు సంతకాలు చేయాలి. ఉభయసభల్లో ఎక్కడైనా తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు. సీఈసీ అభిశంసన విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల అభిశంసనకు అనుసరించే పద్ధతినే పాటిస్తారు. అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ కానీ, రాజ్యసభ చైర్మన్ కానీ తొలుత పరిశీలిస్తారు. ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తారు. ఆరోపణలను నిజమని కమిటీ నిర్ధారిస్తే అభిశంసన తీర్మానంపై ఉభయ సభల్లో ఓటింగ్ జరుపుతారు. ఓటింగ్‌కు హాజరయ్యే ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది తీర్మానాన్ని బలపరచాలి. తీర్మానం ఆమోదం పొందితే సీఈసీని పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేస్తారు.

# స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

➢ మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినప్పటికీ అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ.. కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటు అని బండి సంజయ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని బండి సంజయ్ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్? స్వతంత్య్రంగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించకూడనది సూచించారు. ప్రజాస్వామ్యవాదులారా నోరు విప్పండి అని పిలుపునిచ్చారు. పూర్తిగా గాడి తప్పిన శాసన వ్యవస్థను దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలదే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేమని బండి సంజయ్ స్పష్టం చేశారు. స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలిపారు. బెంగాల్‌లో అనర్హత పిటిషన్ పై స్పీకర్ ఇదే తరహా తీర్పు ఇస్తే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో కొట్టేసిందని గుర్తుచేశారు. తెలంగాణలోనూ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనేలా న్యాయ వ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకం ఉందని వ్యాఖ్యానించారు.

# ఆ ఇద్దరూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే

➢ మొదటి పేజీ తరువాయి

శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు. తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్‌ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

## అవినీతి డిఎంకెను సాగనంపాల్సిందే

➢ మొదటి పేజీ తరువాయి

ప్రోగ్రాం కోసం వచ్చాను. తమిళనాడు ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్నో పెట్టుబడులు పెడుతున్నాం. వీటిలో క్లీన్ ఎనర్జీ, మ్యాన్యుఫ్యాక్చరింగ్, హైవేలు, రైల్వేలు, గ్రామీణ రోడ్లు వంటి కీలక రంగాలు ఉన్నాయి. వీటి వల్ల వేలాదిమంది యువతకు కొత్తగా ఉద్యోగాలు వస్తాయి' అని మోదీ తెలిపారు. తమిళనాడులోని అధికార డీఎంకే ప్రభుత్వంపై మోదీ విమర్శలు గుప్పించారు. స్టాలిన్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించిన నిధులు దారిమళ్లిస్తున్నారని, ఒక కుటుంబానికి లబ్ది చేకూర్చేందుకు ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాలను డబ్బులకు అమ్ముకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. డీఎంకేను గద్దె దింపేందుకు రాష్ట్ర ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. మదురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుందని, తద్వారా ఇప్పుడు యావత్ ప్రపంచం మదురై ముంగిట వాలుతుందని అన్నారు. రాష్ట్రంలోనే అతి పురాతన విమానాశ్రయాల్లో ఇది ఒకటని, దక్షిణ తమిళనాడుకు గేట్‌వే అని ప్రశంసించారు. మదురై విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడం వల్ల ప్రపంచం మొత్తానికి మదురై గొప్పతనం తేలతెల్లమవుతుందని అన్నారు. కాగా, దీనికి ముందు, బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేరళలోని ఎర్నాకుళంలో జరిగిన ర్యాలీ, రోడ్‌షోలో ప్రధాని పాల్గొన్నారు.

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసంపై చర్చ

### విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్

### స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ,మార్చి11 పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడకుండా అడ్డుకున్నారని.. లోక్‌సభ అనేది దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ అనగానే? బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కలుగజేసుకుని.. ఎప్పుడూ? ఎప్పుడూ? ఎప్పుడూ అని అడిగారు. ప్రధాని మోడీ, స్పీకర్ కుర్చీని విపక్ష సభ్యులు చాలాసార్లు చుట్టుముట్టారని, కాగితాలు విసిరారని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కానీ స్పీకర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారని పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలనే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సాగుతోంది. రవిశంకర్ ప్రసాద్ బుధవారం చర్చను ప్రారంభించారు. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు రావడం ఇది రెండోసారి మాత్రమే అని అన్నారు. 'స్పీకర్ వైఖరి, అవిశ్వాసాన్ని సాధనంగా ఉపయోగించకూడదు. డాక్టర్ అంబేద్కర్‌ను ఉటంకిస్తూ స్పీకర్‌కు గౌరవం ఉందని.. సభకు జవాబుదారీగా ఉంటారు. ఈ సభ అనేక ఒడిదుడుకులను చూసింది. ప్రతిసారీ పార్లమెంటు కొత్త ఎత్తులకు చేరుకుంది. ఈ సభలోనే 11 మంది ఎంపీలు బహిష్కరించబడ్డారు. అత్యవసర పరిస్థితి విధించబడిన బాధాకరమైన క్షణం కూడా ఉంది. ఈ సభ తన ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగించింది. నిన్న అక్కడి నుంచే హక్కుల గురించి చాలా చర్చ జరిగింది. వాజ్‌పేయి, అద్వానీ, మధు దండవతే లేదా చంద్రశేఖర్ అందరూ జైలులో ఉన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను వ్యతిరేకించి వాటిని అధిగమించిన ధైర్యవంతుడైన న్యాయమూర్తి హెచ్ ఆర్ ఖన్నా ఉన్నాడని వారు చాలా బాధపడ్డారు. జయప్రకాష్ నారాయణ్ మూత్రపిండాల వైఫల్యంతో ముంబైలోని జాస్లోక్ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు సూర్యరశ్మి చేయాలని సూచించారు. దీని కోసం ఆయన హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాతే ఆయనను గంటసేపు ఎండలో కూర్చోవడానికి అనుమతించారని రవిశంకర్ ప్రసాద్ గుర్తుచేశారు.

## నైతిక విలువలు నా ఒక్కడికేనా

కెసిఆర్ కూడా నైతికత పాటించారా.

స్పీకర్ తీర్పును స్వాగతించిన కడియం శ్రీహరి

హైదరాబాద్,మార్చి11అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ప్రస్తుతం తాను బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్దాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్‌ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్‌ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించి నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్దాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యాశాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు.

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

➢ మొదటి పేజీ తరువాయి



అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు. ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపాయాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు.

ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నామన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం' అని పొంగులేటి అన్నారు.

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

➢ మొదటి పేజీ తరువాయి

ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు.

# 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి....

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల..
- దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం..
- వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు..
- 311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు..
- 101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు..
- యుద్ధ ప్రాతిపదికన మౌళిక వసతుల కల్పన పనులు..
- దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం..
- వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ / మార్చ్ 11 / అక్షరం న్యూస్ – :

డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు



పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ

ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు.రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ



ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు.ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు



చేసిందని తెలిపారు.ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష



నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు.త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట



వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలను మోసం చేసి దళారులు వసూలు చేసిన డబ్బు ఒక్క రూపాయి కూడా వదలకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి బాధితులకు అందించాలని మంత్రి పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన రహదారులు, విద్యుత్, మంచి నీరు, రోడ్లు, డ్రైయిన్ వంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తామన్నారు.డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా



ముఖ్యమంత్రి గారిని తీసుకువచ్చి భూ దాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధిదారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడటం జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వెలుగుమట్ల కాలనీ అద్భుతంగా తీర్చి దిద్దుతామని, పేదల దగ్గర డబ్బులు వసూలు చేసిన దళారుల వివరాలు పోలీసులకు అందించాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్



మల్లన్న మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు



ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్లు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల



మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లేఔట్ వేసి 311 ఫ్లాట్ లు చేశామని, లబ్ధిదారులకు పారదర్శకంగా సాఫ్ట్ వేర్ తో మానవ ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా ప్లాట్ లు కేటాయించామని తెలిపారు. 1953 రికార్డుల ప్రకారం 147, 148, 149 సర్వే నెంబర్ లో 31 ఎకరాల 7 గుంటల భూమినీ రాజా రామారావు భూదాన్ ఉద్యమంలో దానం



చేశారని తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. 2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక



సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్ లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దళారులు కొంతమంది పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను లబ్ధిదారులు కోరారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి..

- సురక్షిత త్రాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన అవసరం.
- చదువుల్లో ముందుండాలంటే విద్యార్థుల వంద శాతం హాజరు తప్పనిసరి.
- చంద్రుగొండ మండల పర్యటన లో జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం/ చంద్రుగొం మార్చ్ 11/ అక్షరం న్యూస్ -:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా



పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని బెండలపాడు గ్రామం సహా పలు ప్రాంతాల్లో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్ర నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, ఆశ్రమ పాఠశాల, బస్టాండ్ పారిశుధ్య కార్యక్రమాలు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన సురక్షిత త్రాగునీటి వినియోగంపై



అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్ నీరు, మిషన్ భగీరథ నీరు, ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీటిలో లవణాల తేడాలను ప్రయోగాత్మకంగా ప్రజలకు వివరించారు. త్రాగునీటిలో ఉండే సహజ మినరల్స్ మన శరీరానికి అత్యంత అవసరమని, అధికంగా శుద్ధి చేసిన నీటిని మాత్రమే వినియోగించడం వల్ల అవసరమైన లవణాలు తగ్గి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశముందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న సురక్షిత మంచినీటిని ప్రజలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రజల్లో సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు అధికారులు మరింత చురుకుగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే రేపు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చురుకుగా భాగస్వాములు



కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం, వారానికి ఎన్ని గుడ్లు అందుతున్నాయి, భోజనం నాణ్యత ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదిలో ఏర్పాటు చేసిన పెయింటింగ్‌లు పరిశీలించి అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, మరుగుదొడ్ల సంఖ్య, వాటి పరిశుభ్రత వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉండగా హాజరు శాతం తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కాకపోతే చదువుల్లో వెనుకబడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. వంటగదిలో ఆహార పదార్థాలు, నిల్వ సరుకులను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పలువురు లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఇల్లు నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్నారా, నిర్మాణానికి అవసరమైన ఇసుక ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు, పనులు కొనసాగించడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకుని నివాసం ఉంటున్న కుటుంబాలను కూడా కలెక్టర్ సందర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చంద్రుగొండలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ కేంద్ర భవనాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు . గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించే ప్రధాన కేంద్రాలుగా అంగన్వాడీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందువల్ల అంగన్వాడీ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

చంద్రుగొండ ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,



వంటగది, త్రాగునీటి వసతి, కిచెన్ గార్డెన్ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం



అందుతున్నదా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరిపడా మరుగుదొడ్లు లేవని, క్రీడలు ఆడుకునేందుకు ఫిజికల్ ట్రైనర్ అవసరమని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఐటీడీఏ పీవోతో మాట్లాడి అవసరమైన మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఫిజికల్ ట్రైనర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఐదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పాఠ్యపుస్తకాలను చదివించి ఇంగ్లీష్ చదవడంలో వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఐటీడీఏ ప్రత్యేకంగా




రూపొందించిన "ఉద్దీపకం" పుస్తకాన్ని కూడా పరిశీలించారు. కిచెన్ షెడ్‌ను తనిఖీ చేసి మెనూ ప్రకారం ఆహారం వండుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. బయట నుంచి తెచ్చే పెరుగు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున పాలను కాచి పాఠశాలలోనే పెరుగు తయారు చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆహార పదార్థాలను చల్లటి ప్రదేశంలో భద్రపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను అభినందిస్తూ లైబ్రరీ ఏర్పాటు చేయాలని సూచించారు. చంద్రుగొండ బస్టాండ్‌ను కూడా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో



నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను సమీక్షించారు. బస్టాండ్ ఆవరణలోకి బస్సులు రావడం లేదని సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బస్టాండ్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ మరుగుదొడ్లను పరిశీలించి వాటిని పరిశుభ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఓ సంజీవరావు, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, ఎంపీవో ఖాన్, ఎంపీపీ ఖాన్, సర్పంచ్ బొర్రా లలిత కుమారి, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఎంఈఓ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ..



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 11/ అక్షరం న్యూస్ - :

: కొత్తగూడెం న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కోసం ఈ నెల 26 నా జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్లల పర్వం నేటితో ముగిసింది. మొత్తం పది పోస్టులకు నాలుగు పోస్టులు మహిళలకు రీజర్వ్ కాగా ఆరు పోస్టులు జనరల్ క్యాయటగిరి లో ఉంటాయని, మొత్తం పది పోస్టులకు 52 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు తెలిపారు. రేపు స్క్రూట్నీ ఉంటుందని, అనంతరం నామినేషన్లు ఉపసంహరణ కు 16 మార్చి సాయంత్రం 5 గంటలకు వరకు గడువు ఉన్నట్లు గణేష్ బాబు తెలిపారు. ఉపసంహరణ అనంతరం పోటి చేయు అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ విడుదల ఉంటుందని గణేష్ బాబు తెలిపారు. పోలింగ్ ఈ నెల 26 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు ఉంటుందని ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు తెలిపారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారులు గా అరికల కరుణాకర్, పిల్లి వేణువాసరావు భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ప్యానల్ కు కిరణ్ ముదల్కర్ ప్యానల్ కు ప్రధాన పోటీ ఉండే ఆవకాశం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కంచనపల్లిలో ఎలుగుబంటి సంచరించినట్లు పుకార్లు..!



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 11:

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామ శివారులో బుధవారం తెల్లవారుజామున ఎలుగుబంటి సంచరించినట్లు పుకార్లు... శికార్లు చేస్తున్నాయి. ఎలుగుబంటి మొక్కజొన్న చేనులోకి వెళ్లినట్లు కొందరు స్థానికులు తెలుపడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎలుగుబంటి జాడ తెలిసిన... సమాచారం తెలిసిన పోలీసులకు గాని... అటవీ శాఖ అధికారులకు గాని తెలియజేయాలని అధికార లు ప్రజలకు సూచిస్తున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన స్థానంలో నిలవాలి



జఫర్ గడ్,మార్చి11, అక్షరంన్యూస్ :

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతమైన స్థానాల్లో నిలవాలని లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్ అన్నారు. దివిటిపల్లి గ్రామానికి చెందిన ఏడు దొడ్ల విజయ యాకూబ్ రెడ్డి 41 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలోని మా ఇల్లు అనాధ ఆశ్రమ పిల్లలతో కలిసి వివాహ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి లైన్స్ క్లబ్ హంగార్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా కేక్ కటింగ్ చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మరియు పండ్లు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా జఫర్గడ్ మండలంలోని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయ యాకుబ్ రెడ్డి వారు మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి 9వ తరగతి పదవ తరగతి పిల్లలు చదువులో ప్రతిభను కనబరిచిన పిల్లలకు ప్రోత్సాహకరంగా బహుమతులు అంద జేయునట్లు యాకుబ్ రెడ్డి దంపతులు తెలిపారు. లయన్స్ క్లబ్ జఫర్గడ్ వారిని శాల్వాతో సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. దివిటిపల్లి గ్రామంలో నిరుపేదలకి పుట్టినరోజు సందర్భంగా వివాహ వార్షికోత్సవ సందర్భంగా దుప్పట్ల పంపిణీతో పాటు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి అంచూర్ యుగంధర్ కార్యదర్శి మెరుగు బాలరాజు మా ఇల్లు ఆశ్రమ నిర్వాహకులు మాధ శ్రీధర్ పూజ, క్లబ్ సభ్యులు మెరుగు రాజు, రొడ్డ రాజు, దాంశెట్టి సోమేశ్వర్ సంతోష్ కుమార్ శివప్రసాద్ భువనగిరి శ్రవణ్ కుమార్ దివిటిపల్లి గ్రామస్తులు తిరుపతి రెడ్డి జితేందర్ రెడ్డి ఎస్పాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు: తూర్పు రాజులు**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/గాంధారి/మార్చి 11/అక్షరంన్యూస్:

మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం ఇస్తారు విందులు నిలుస్తున్నాయని మాజీ ఎంపీటీసీ మాజీ మండల అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకుడు తూర్పు రాజులు అన్నారు బుధవారం గాంధారి మండల కేంద్రంలోని స్థానిక మసీదులో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఆయన ముస్లిం సోదరు లకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సో దరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన డం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు గంగాజమున తహజీబ్ లో భాగంగా తాను





పదవిలో ఉన్నా లేకున్నా ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి మెలిసివారిసుఖ దుఃఖా లలో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు ముస్లిం మైనారిటీ సోదరులకు ఎటువంటి సహాయ సహకారాలకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులు మసీదు ప్రహ రి గోడ నిర్మాణానికి సహకరించాలని కోర గా ఆయన వెంటనే స్పందించి తన వంతు సహాయంగా అవసరమైన రుణ సహాయా న్ని అందిస్తానని దానితోపాటు ఈ విషయ మైఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి నిర్మాణ పనులుత్వరగాపూర్తయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్ కాలభైరవ టెంపుల్ డైరెక్టర్ గోపాల్ శ్యామ్ బాలయ్య స్థానిక ఎస్సై ఆంజనేయులు ముస్లిం మైనా రిటీ నాయకులు అహ్మద్ బషీర్ తదితరు లు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 11/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు బుధవారంస్థానికఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారురేపల్లెవాడ గ్రామపంచాయతీ పరిధి లోని4 గ్రామాలు దావల్మల్కపల్లి సబ్దల్పూ ర్ రేపల్లెవాడ కళ్యాణి గ్రామాలకు సంబం ధించిన మహిళ సమాఖ్య భవనాల ప్రారం భోత్సవ కార్యక్రమం మహిళ కాంగ్రెస్ అధ్య క్షురాలు వాసవి గౌడ్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యం లో ఘనంగానిర్వహించారు ఈ సందర్భం గా ఎమ్మెల్యే మదన్ మోహన్ మహిళా స మాఖ్య భవనాలకు నిధులను మంజూరు చేసినందుకు మహిళలు పెద్దఎత్తున ఆయ న చిత్రపటానికిపాలాభిషేకం నిర్వహించి ఎ మ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్య క్రమంలో వివిధ గ్రామాల మహిళా సర్పం చులు గ్రామఅధ్యక్షులుగ్రామ కార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -11(అక్షరం న్యూస్ )

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు పోతుగల్ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను బుధవారం ఆమెవైద్య అధికారిని ఆఫీజా, పంచాయతీ పాలక వర్గం తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యం తో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా మొత్తం 306 అవుట్ పేషెంట్ కి టెస్ట్ లు 214, రెఫరల్ 52 మందికి చూడడం జరిగింది అని వైద్యులు తెలిపారు .ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోల కృష్ణ, వైద్య అధికారి అఫీజా, వార్డ్ సభ్యులు, ఆరోగ్య పర్యవేక్షకుడు,ప్రసాద్ సూపర్వైజర్ లు ఏ ఎన్ ఎం ఎస్ , ఆశాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య సమస్యలను నిపుణులైన వైద్యులతో పరీక్షించు కోవాలని సూచించారు

## గురుకుల పాఠశాల లో వైద్య పరీక్షలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -11(అక్షరం న్యూస్ )

తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. పీడీ యాట్రి షన్ వైద్యులు రమణ పరీక్షించి అవసరమైన చికిత్స అందించారు.పాఠశాలలో కార్డియో పల్మనరీ రెససికేషన (సీపీఆర్) అనేది గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడంవంటి అత్య వసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు అత్యంత కీలక మైన పద్ధతి అన్నారు. విద్యార్థిలు సీపీ ఆర్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు నైపుణ్యంపెం చుకొని నేర్చుకుంటే మనిషి జీవితాన్ని కాపా డవచ్చున్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్, వైద్యురాలు అఫీజా డా. రమణ (పీడియాట్రిషియన్), డా. అఖిల్, డా. అరుణ. ప్రసాద్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## గుండెటి విజయ్ కి టెన్త్,ఇంటర్ మిత్రులు కలిసి ఆర్థిక సహాయం



చొప్పదండి /కరీంనగర్, మార్చి 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం ఇందిరా నగర్ కు చెందిన మిత్రుడు గుండెటి విజయ్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఆర్థిక సహాయం 45,100 రూపాయలు చిన్ననాటి మిత్రులు, మిత్ర బృందం ద్వారా ఆర్థిక సహాయం చేశారు.విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి విజయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముస్కా తిరుపతిరెడ్డి,సంబోజి సునీల్, బట్టు రాజు, తుమ్మ శీను, నల్లి శేఖర్, అనిల్,బత్తుల నర్సింగం, అంజి, శ్రావణ్, మధు, మహేష్, సతీష్, బాలి వేణు, శ్యామ్, మహేష్ మిత్ర బృందంతో మిత్రులు కలిసి తదితరులు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

- **పశువైద్యాధికారిణి: డాక్టర్ అర్చన**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 11/అక్షరంన్యూస్:

పశువుల పెంపకం దారులు తమ పశువులు రోగాల బారిన పడకుండా ఉండాలంటేతప్పనిసరిగా గాలికుంటు వ్యా ధి నివారణ టీకాలు వేయించాలని మండ ల పశువైద్యాధికారిణి డాక్టర్ అర్చన అన్నా రు బుధవారం మండల కేంద్రంలోని రుద్రా రం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుం టు టీకాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు గ్రామంలోని 158 ఆవులు 122 గేదెలకు టీ కాలు వేశారు ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ సందీపా సెక్రటరీ సిద్దు అనిల్ మహ బూబ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా అవసరాలను బట్టి గ్రామాభివృద్ధి పనులు చేపడతాం


- **సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చ్ -11(అక్షరం న్యూస్ )

ప్రజా అవసరాల కోసం ముఖ్యమైన గ్రామ అభివృద్ధి పనులు చేపట్టడానికి గ్రామ ప్రజలంతా సహకరించాలని గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు కోరారు. బుధవారం గ్రామ సభ నిర్వహించారు గ్రామ స్థాయిలో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించేందుకు గ్రామ సభలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలు వెల్లడించగా వాటిపై చర్చించి పలు తీర్మానాలు చేశారుప్రజా అవసరాల కోసం ముఖ్యమైన గ్రామ అభివృద్ధి పనులు చేపట్టడానికి గ్రామ ప్రజలంతా సహకరించాలని గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో వహిద్, ఉప సర్పంచ్ అస రంజిత్, కార్యదర్శి బాలకిషన్, జిపి ఓ రాజేందర్, మహిళ సంఘాల నాయకురాళ్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కళ్లలో తరచూ ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకండి..



కంటిలోని తెల్లని భాగంలో ఒక్కోసారి అకస్మాత్తుగా ఎర్రనిమచ్చ కనిపిస్తుంది. దీనిని చూడగానే చాలా మంది భయపడతారు. ఇది పెద్ద కంటి సమస్యలాగా కనిపిస్తుంది కానీ అన్ని సందర్భాల్లో ఇది ప్రమాదం కాదు. ఈ పరిస్థితిని సబ్ కంజంక్టివల్ హేమరేజ్ అని అంటారు. ఇందులో ట్రామాటిక్, స్పాంటేనియస్ లేదా నాన్ ట్రామాటిక్ సబ్ కంజంక్టివల్ హేమరేజ్ అని రెండు రకాలుగా ప్రధానంగా ఉంటాయి. కంటికి గాయం కావడం వల్ల, కళ్లను బలంగా రుద్దడం వల్ల, కంటి శస్త్ర చికిత్స, కాంటాక్ట్ లెన్స్ వాడకం వల్ల ట్రామాటిక్ సబ్ కంజంక్టివల్ హేమరేజ్ వస్తుంది. ఇక స్పాంటేనియస్ సబ్ కంజంక్టివల్ హేమరేజ్ మాత్రం ఎలాంటి గాయం లేకుండానే వస్తుంది. బలంగా దగ్గడం, తుమ్మడం, వాంతులు వంటి వాటితో పాటు హైబీపీ, డయాబెటిస్ లేదా రక్త సంబంధిత సమస్యలు ఉన్న వారిలో ఎక్కువగా వస్తుంది.

### కారణాలు ఇవే..

బయటకు కనిపించే కంటి తెల్లభాగాన్ని స్క్లెరా అంటారు. దీనిపై కంజంక్టివా అనే పలుచని పొర ఉంటుంది. ఈ పొరలో చాలా చిన్న రక్తనాళాలు ఉంటాయి. ఈ రక్తనాళాల్లో ఒకటి పగిలితే రక్తం కంజంక్టివా కింద చేరి ఉంటుంది. రక్తం అక్కడే నిలిచి పోవడం వల్ల కంటిలో ఎర్రటి మచ్చలా కనిపిస్తుంది. ఇది చూపును ప్రభావితం చేయదు. ఇన్ఫెక్షన్ లేదా వాపు వంటి సమస్యలు కూడా రావు. బలంగా దగ్గడం, తుమ్మడం, వంగి పని చేయడం, తలకిందులుగా నిలబడడం వంటి వాటితో పాటు అస్పిరిన్, వార్ఫరిన్, హెపారిన్ వంటి మందులు కూడా దీనికి కారణం అవుతాయి. కొన్ని సార్లు ఎటువంటి కారణం లేకుండా కూడా ఈ సమస్య తలెత్తుతుంది. అలాగే ఈ సమస్య 1 నుండి 2 వారాల్లో దానంతట అదే స్వయంగా తగ్గుతుంది. రక్తం కరిగి తిరిగి శరీరం గ్రహించేటప్పుడు ఎర్రటి రంగు, పసుపు లేదా గోధుమ రంగులోకి మారి పూర్తిగా నయం అవుతుంది. ఈ సమస్య ఎటువంటి లక్షణాలను చూపించదు, కొంచెం ఇబ్బందిగా ఉంటే ఆర్టిఫిషియల్ టియర్స్ వాడితే ఉపశమనం కలుగుతుంది. సాధారణంగా ప్రత్యేక చికిత్స అంటూ అవసరం ఉండదని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్య ప్రమాదకరం కానప్పటికీ కొన్ని పరిస్థితుల్లో మాత్రం వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

### తరచూ వస్తుంటే జాగ్రత్త..

ఎర్రటి మచ్చ పదే పదే రావడం, కంటిలో నొప్పి, చూపు మసకబారడం, కంటిచుట్టూ వాపు, కంటి గాయం అయిన తరువాత ఎర్రటి మచ్చ కనిపించడం వంటి పరిస్థితుల్లో మాత్రం తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి. అలాగే ఈ సమస్యను పూర్తిగా నివారించలేరు. కానీ కొన్ని అలవాట్లు ప్రమాదాన్ని తగ్గిస్తాయని చెప్పవచ్చు. కళ్లను బలంగా రుద్దడం వంటివి చేయకూడదు. అలర్జీలను నియంత్రించాలి. దీని వల్ల గట్టిగా తుమ్మడాన్ని తగ్గించవచ్చు. బీపీ నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి.ఆటలు ఆడే సమయంలో కళ్లకు రక్షణగా కళ్లజోడును ధరించాలి. రక్తాన్ని పలుచగా చేసే మందులు వాడే వారు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. కంటిలో ఆకస్మాత్తుగా కనిపించే ఈ ఎర్రటి మచ్చ చాలా సందర్భాల్లో ప్రమాదం కాదు.

# డ్రైనేజీ వ్యవస్థల్లో వృద్ధి చెందుతున్న సూపర్ బగ్స్.. ఏంటివి.. వీటితో వచ్చే ప్రమాదం ఏమిటి..?



భారతదేశంలోని పట్టణాల్లో ఉన్న డ్రైనేజ్ వ్యవస్థలు ప్రపంచంలో పెరుగుతున్న పెద్ద ఆరోగ్య సమస్య అయిన యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (AMR) ను పెంచుతున్నాయని కొత్త పరిశోధనలు చెబుతున్నాయి. తాజా అధ్యయనం ప్రకారం, భారత నగరాల డ్రైనేజీల్లో ప్రవహించే మురుగునీటిలో బ్యాక్టీరియా, యాంటీబయోటిక్ అవశేషాలు, రెసిస్టెన్స్ జీన్లు కలిసిన సంక్లిష్ట మిశ్రమం ఉంది. ఇవి కలిసి మందులకు పనిచేయని సూపర్‌బగ్స్ యారయ్యేందుకు అనుకూల పరిస్థితులను సృష్టిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనాన్ని BRIC-ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (THSTI), కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, కోల్‌కతా యూనివర్సిటీ, NIPER గువాహటి సంస్థల పరిశోధకులు నిర్వహించారు. ఈ పరిశోధనలో ముఖ్యంగా నగరాల డ్రైనేజీల్లో యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ జీన్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, అలాగే హాస్పిటల్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియాకు దగ్గరగా ఉండే సూక్ష్మజీవులు కూడా ఉన్నాయని తేలింది. నిపుణుల ప్రకారం, ఇది యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌కు పర్యావరణం కూడా పెద్ద కారణమవుతుందని చూపిస్తోంది. హాస్పిటల్స్, ఇళ్లలో, వ్యవసాయంలో, ఔషధ తయారీ పరిశ్రమల్లో ఉపయోగించే యాంటీ బయోటిక్స్ చివరికి మానవ మలమూత్రం లేదా శుద్ధి చేయని వ్యర్థాల ద్వారా డ్రైనేజీల్లోకి చేరుతాయి. ఈ కలుషిత వాతావరణంలో బ్యాక్టీరియా తక్కువ మోతాదులో మందులకు పదే పదే గురవుతూ, వాటికి ప్రతిఘటన కలిగేలా మార్పులు చెందుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థలు ఇప్పటికే AMR ను ఆధునిక వైద్యానికి పెద్ద ప్రమాదంగా గుర్తించాయి. అలాంటి పరిస్థితుల్లో పట్టణ మురుగునీరు సూపర్‌బగ్స్ పెరిగే కేంద్రంగా మారుతున్నదనే విషయం ప్రజారోగ్యానికి ఆందోళన కలిగిస్తోంది.

### యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ అంటే..

ఇక బ్యాక్టీరియా మందులు చంపలేని విధంగా మార్పులు చెందితే దానిని యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ అంటారు. ఇలాంటి బ్యాక్టీరియాను సాధారణంగా సూపర్‌బగ్స్ అని పిలుస్తారు, ఎందుకంటే వీటి వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం చాలా కష్టంగా ఉంటుంది. ఉదాహరణకు NDM-1 (New Delhi metallo-beta-lactamase-1) అనే జీన్ కలిగిన బ్యాక్టీరియా. ఈ జీన్ ఉన్న సూక్ష్మజీవులు కార్బపెనెమ్స్ వంటి బలమైన యాంటీ బయోటిక్స్‌కి కూడా ప్రతిఘటన చూపుతాయి. ఇవి సాధారణంగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు చివరి దశ చికిత్సగా ఉపయోగించే మందులు. ఈ సూపర్‌బగ్స్ కారణంగా హాస్పిటల్‌లో ఎక్కువ రోజులు ఉండాల్సి రావచ్చు. చికిత్స ఖర్చులు కూడా పెరుగుతాయి. మరణాల ప్రమాదం కూడా ఎక్కువయ్యే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య అంచనాల ప్రకారం, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఇప్పటికే ప్రతి సంవత్సరం లక్షలాది మరణాలకు కారణమవుతోంది.

### డ్రైనేజీలు బ్యాక్టీరియా రెసిస్టెన్స్‌కు అనుకూలం..

పరిశోధకుల ప్రకారం, భారత నగరాల డ్రైనేజీలు బ్యాక్టీరియా రెసిస్టెన్స్ పెరగడానికి అనుకూలమైన వాతావరణంగా ఉన్నాయి. శుద్ధి చేయని గృహ మురుగునీరు, యాంటీ బయోటిక్ అవశేషాలు ఉన్న హాస్పిటల్ వ్యర్థాలు, ఔషధ తయారీ పరిశ్రమల వ్యర్థాలు, వ్యవసాయ నీటి ప్రవాహం, పారిశ్రామిక రసాయనాలు వంటి పదార్థాలు కలిసి మురుగునీటిలో బ్యాక్టీరియాను తక్కువ మోతాదులో యాంటీ బయోటిక్స్‌కు గురి చేస్తాయి. ఇది బ్యాక్టీరియాను చంపకుండా, వాటిని మందులకు తట్టుకునేలా పరిణామం చెందేలా చేస్తుంది. ఈ కారణం వల్లనే శాస్త్రవేత్తలు మురుగునీటి వాతావరణాన్ని జెనెటిక్ ప్లేగ్రౌండ్ అని పిలుస్తున్నారు. ఎందుకంటే అక్కడ ఉన్న బ్యాక్టీరియా హారిజాంటల్ జీన్ ట్రాన్స్‌ఫర్ అనే ప్రక్రియ ద్వారా ఒకదానితో ఒకటి రెసిస్టెన్స్ జీన్లు పంచుకుంటాయి. ఈ పరిశోధనలో 170కి పైగా యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ జీన్లు గుర్తించబడ్డాయి. వీటిలో చాలా వరకు హాస్పిటల్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే పాథోజెన్స్‌తో సంబంధం ఉన్నవే.

### 89 రకాల పాథోజెన్స్ రెసిస్టెన్స్ జీన్స్..

భారతదేశంలోని పలు నగరాల్లో కూడా ఈ సమస్యకు ఆధారాలు లభించాయి. హైదరాబాద్‌లో చేసిన ఒక అధ్యయనం ప్రకారం ఓపెన్ డ్రైన్స్, నదులు, సరస్సుల్లో 89 రకాల పాథోజెన్స్ రెసిస్టెన్స్ జీన్లతో గుర్తించబడ్డాయి. ఇవి గృహాలు, వ్యవసాయం, హాస్పిటల్స్ నుంచి వచ్చే శుద్ధి చేయని మురుగునీటి కారణంగా మనుషులు, జంతువులు, పర్యావరణ సూక్ష్మజీవులు కలిసిపోతున్నాయని తెలియజేస్తుంది. అలాగే ఉత్తరాఖండ్‌లోని పట్టణ డ్రైనేజీల్లో కూడా యాంటీ బయోటిక్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా పెద్ద సంఖ్యలో ఉన్నట్లు పరిశోధనలు తెలిపాయి. ఈ సూక్ష్మజీవులు చివరికి నేల, భూగర్భ జలం, ఆహార వ్యవస్థలోకి చేరే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.


### నిరంతర చక్రంలా..

అలాగే ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని కూడా చూపిస్తోంది. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కేవలం హాస్పిటల్ సమస్య మాత్రమే కాదు, ఇది పర్యావరణ సమస్య కూడా. భారతదేశంలో చాలా ప్రాంతాల్లో సరైన పారిశుధ్య వ్యవస్థలు లేవు. మురుగునీటి శుద్ధి తగినంతగా జరగదు. దీంతో శుద్ధి చేయని మురుగునీరు నదులు, నీటి వనరుల్లోకి చేరుతుంది. ఈ నీటిని వ్యవసాయం, తాగునీరు, వినోద కార్యక్రమాలు వంటి పనుల కోసం ఉపయోగించే అవకాశం ఉంది. దీంతో మనుషుల్లోకి రెసిస్టెంట్ బ్యాక్టీరియా చేరే ప్రమాదం పెరుగుతుంది. అదే విధంగా యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ అనే ఈ సమస్య ఒక చక్రంలా కొనసాగుతుంది. ఆరోగ్య సంరక్షణ లేదా వ్యవసాయంలో యాంటీబయోటిక్స్ ను వాడుతారు. దీంతో మందుల అవశేషాలు మురుగునీటిలోకి చేరుతాయి. డ్రైనేజీల్లో బ్యాక్టీరియా రెసిస్టెంట్ అభివృద్ధి చెందుతుంది. ఈ బ్యాక్టీరియా తిరిగి మనుషులలోకి చేరుతాయి. ఈ చక్రాన్ని విరమించడానికి మెరుగైన పర్యవేక్షణ, వ్యర్థ నిర్వహణ అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

### అనేక రకాలుగా చర్యలు చేపట్టాల్సిందే..

ప్రజారోగ్య నిపుణులు వన్ హెల్త్ విధానం అవసరమని చెబుతున్నారు. ఇది మనుషులు, జంతువులు, పర్యావరణ ఆరోగ్యాన్ని కలిపి చూసేటువంటి ఒక విధానం. వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ సదుపాయాలను పెంచాలి. AMR జీన్లను గుర్తించడానికి మురుగునీటిని పరిశీలించడం ముందస్తు హెచ్చరికగా ఉపయోగపడుతుంది. హెల్త్‌కేర్, వ్యవసాయంలో అవసరం లేని యాంటీ బయోటిక్ వినియోగాన్ని తగ్గించాలి. ఫార్మాసూటికల్, హాస్పిటల్ వ్యర్థాలను నియంత్రించడం వంటి ముఖ్యమైన చర్యలను నివారణ మార్గాలుగా నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలోని పట్టణ డ్రైనేజీలు సూపర్‌బగ్స్ తయారయ్యే ప్రయోగశాలలుగా మారుతున్నాయనే విషయాన్ని ఈ పరిశోధన స్పష్టం చేసింది. డ్రగ్-రెసిస్టెంట్ ఇన్ఫెక్షన్లపై పోరాటం కేవలం హాస్పిటల్స్‌లోనే కాదు, పర్యావరణంలో కూడా జరగాల్సిన అవసరం ఉందని తాజా అధ్యయనం చెబుతోంది. శుద్ధి చేయని మురుగునీరు, యాంటీ బయోటిక్ అవశేషాలు, తగిన పారిశుద్ధ్య వ్యవస్థల లేమి వల్ల బ్యాక్టీరియా ఆధునిక వైద్యం కంటే వేగంగా పరిణామం చెందే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనుక ఈ సమస్యలను త్వరగా ఎదుర్కోవడం ద్వారా భవిష్యత్తులో చికిత్స చేయలేని ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

# ప్రపంచవ్యాప్తంగా అధికమవుతున్న స్లీప్ డైవోర్స్ ట్రెండ్.. ఇంతకీ ఏంటిది..?



ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా స్లీప్ డైవోర్స్ అనే కొత్త రిలేషన్‌షిప్ ట్రెండ్ గురించి ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ట్రెండ్ లో భారతదేశం ముందంజలో ఉందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. స్లీప్ డైవోర్స్ అంటే దంపతులు ప్రతిరోజూ ఒకే బెడ్ లో నిద్రపోవడం కాకుండా మంచి నిద్ర కోసం వేరువేరు పడకల్లో లేదా వేరే గదుల్లో నిద్రపోవడం. తాజా సర్వేల ప్రకారం భారతదేశంలోని దంపతుల్లో సగానికి పైగా వేరు వేరుగా నిద్రపోతున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు తెలియజేస్తున్నారు. గురక, వేర్వేరు నిద్ర సమయాలు, ఉద్యోగ ఒత్తిడి, జీవనశైలిలో తేడాల కారణంగా ఇలా వేరుగా నిద్రపోతున్నారని తెలుస్తోంది. స్లీప్ డైవోర్స్ అనే పదం భయపెట్టేలా అనిపించినా దాని అర్థం బంధం చెడిపోతుందని కాదని నిపుణులు చెబుతున్నారు.

### నిద్ర నాణ్యతలో మెరుగుదల..

మంచి నిద్ర కోసం ఉద్దేశపూర్వకంగా వేరే వేరే పడకల్లో లేదా గదుల్లో నిద్రపోతారని ఇది శాశ్వతం కాదని కొందరు వర్క్ డేస్ లో వేరుగా నిద్రపోయినా వీకెండ్స్ కలిసి నిద్రపోతారని, నిద్ర ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న కొద్దీ ఈ విధానం కూడా ప్రపంచ వ్యాప్తంగా సాధారణంగా మారుతోందని నిపుణులు చెబుతున్నారు. అలాగే దంపతులు వేరుగా నిద్రపోవడానికి గల ప్రధాన కారణాలను కూడా నిద్ర నిపుణులు తెలియజేస్తున్నారు. గురక, స్లీప్ అప్నియా కారణంగా ఒకరి నిద్ర మరొకరికి భంగం కలిగిస్తుంది. దీని వల్ల దీర్ఘకాలిక నిద్రలేమి సమస్యలు వస్తాయి. అలాగే షిఫ్ట్ ఉద్యోగాలు, స్క్రీన్ వినియోగం, తెల్లవారు జామున త్వరగా లేవాల్సి రావడం వంటివి భాగస్వామి నిద్రను ప్రభావితం చేస్తాయి. అలాగే దంపతుల మధ్య తరచూ గది ఉష్ణోగ్రత, లైటింగ్ వంటి విషయాల్లో అభిప్రాయ భేదాలు వస్తూ ఉంటాయి. ఇవి కూడా నిద్రపై ప్రభావం చూపుతాయి. అదే విధంగా దీర్ఘకాలిక పని గంటలు, పిల్లల సంరక్షణ వంటి అంశాలు కూడా నిద్రపోవడాన్ని కష్టతరం చేస్తాయి. ఈ కారణాల వల్ల వేరుగా నిద్రపోవడం వల్ల తమ నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని చాలా మంది చెబుతున్నారు.

### మంచి బంధాలు కూడా ముఖ్యమే..

కొన్ని అధ్యయనాల ప్రకారం వేరుగా నిద్రపోయిన జంటల్లో సగానికి పైగా వారు ఎక్కువ సమయం, మంచి నిద్రను సొంతం చేసుకున్నారని తేలింది. నిద్రలేమి కారణంగా మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. నిద్రలేమి కారణంగా హృదయ సంబంధిత వ్యాధులు, ఊబకాయం, మధుమేహం, ఒత్తిడి వంటి సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఇవి సంబంధాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. దీని వల్ల దంపతులు ఎక్కువగా గొడవ పడే అవకాశం ఉంటుంది. స్లీప్ డైవోర్స్ మంచిదే అయినప్పటికీ ఇది అందరికీ సరిపోదని కూడా నిపుణులు చెబుతున్నారు. వేరుగా నిద్రపోవడం వల్ల కొందరిలో ఒంటరితనం పెరుగుతుంది.

భావోద్వేగ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కౌగిలించుకోవడం, పడుకునే ముందు మాట్లాడుకోవడం వంటి విషయాలు కూడా జంటల మధ్య అనుబంధాన్ని పెంచుతాయి. స్లీప్ డైవోర్స్ పెరుగుతున్న ఆధునిక ట్రెండే అయినప్పటికీ అంతిమంగా ఆరోగ్యకరమైన నిద్రతో పాటు ఆరోగ్యకరమైన సంబంధాన్ని కూడా నిలబెట్టుకోవడం మంచిదని నిద్ర నిపుణులు తెలియజేస్తున్నారు.

## కళ్లలో తరచూ ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకండి..



కంటిలోని తెల్లని భాగంలో ఒక్కోసారి అకస్మాత్తుగా ఎర్రనిమచ్చ కనిపిస్తుంది. దీనిని చూడగానే చాలా మంది భయపడతారు. ఇది పెద్ద కంటి సమస్యలాగా కనిపిస్తుంది కానీ అన్ని సందర్భాల్లో ఇది ప్రమాదం కాదు. ఈ పరిస్థితిని సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ అని అంటారు. ఇందులో ట్రామాటిక్, స్పాంటేనియస్ లేదా నాన్ ట్రామాటిక్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ అని రెండు రకాలుగా ప్రధానంగా ఉంటాయి. కంటికి గాయం కావడం వల్ల, కళ్లను బలంగా రుద్దడం వల్ల, కంటి శస్త్ర చికిత్స, కాంటాక్ట్ లెన్స్ వాడకం వల్ల ట్రామాటిక్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ వస్తుంది. ఇక స్పాంటేనియస్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ మాత్రం ఎలాంటి గాయం లేకుండానే వస్తుంది. బలంగా దగ్గడం, తుమ్మడం, వాంతులు వంటి వాటితో పాటు హైబీపీ, డయాబెటిస్ లేదా రక్త సంబంధిత సమస్యలు ఉన్న వారిలో ఎక్కువగా వస్తుంది.


### కారణాలు ఇవే..

బయటకు కనిపించే కంటి తెల్లభాగాన్ని స్క్లెరా అంటారు. దీనిపై కంజంక్టైవా అనే పలుచని పొర ఉంటుంది. ఈ పొరలో చాలా చిన్న రక్తనాళాలు ఉంటాయి. ఈ రక్తనాళాల్లో ఒకటి పగిలితే రక్తం కంజంక్టైవా కింద చేరి ఉంటుంది. రక్తం అక్కడే నిలిచి పోవడం వల్ల కంటిలో ఎర్రటి మచ్చలా కనిపిస్తుంది. ఇది చూపును ప్రభావితం చేయదు. ఇన్ఫెక్షన్ లేదా వాపు వంటి సమస్యలు కూడా రావు. బలంగా దగ్గడం, తుమ్మడం, వంగి పని చేయడం, తలకిందులుగా నిలబడడం వంటి వాటితో పాటు అస్పిరిన్, వార్ఫరిన్, హెపారిన్ వంటి మందులు కూడా దీనికి కారణం అవుతాయి. కొన్ని సార్లు ఎటువంటి కారణం లేకుండా కూడా ఈ సమస్య తలెత్తుతుంది. అలాగే ఈ సమస్య 1 నుండి 2 వారాల్లో దానంతట అదే స్వయంగా తగ్గుతుంది. రక్తం కరిగి తిరిగి శరీరం గ్రహించేటప్పుడు ఎర్రటి రంగు, పసుపు లేదా గోధుమ రంగులోకి మారి పూర్తిగా నయం అవుతుంది. ఈ సమస్య ఎటువంటి లక్షణాలను చూపించదు, కొంచెం ఇబ్బందిగా ఉంటే ఆర్టిఫిషియల్ టియర్స్ వాడితే ఉపశమనం కలుగుతుంది. సాధారణంగా ప్రత్యేక చికిత్స అంటూ అవసరం ఉండదని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్య ప్రమాదకరం కానప్పటికీ కొన్ని పరిస్థితుల్లో మాత్రం వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

### తరచూ వస్తుంటే జాగ్రత్త..

ఎర్రటి మచ్చ పదే పదే రావడం, కంటిలో నొప్పి, చూపు మసకబారడం, కంటిచుట్టూ వాపు, కంటి గాయం అయిన తరువాత ఎర్రటి మచ్చ కనిపించడం వంటి పరిస్థితుల్లో మాత్రం తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి. అలాగే ఈ సమస్యను పూర్తిగా నివారించలేరు. కానీ కొన్ని అలవాట్లు ప్రమాదాన్ని తగ్గిస్తాయని చెప్పవచ్చు. కళ్లను బలంగా రుద్దడం వంటివి చేయకూడదు. అలర్జీలను నియంత్రించాలి. దీని వల్ల గట్టిగా తుమ్మడాన్ని తగ్గించవచ్చు. బీపీ నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి. ఆటలు ఆడే సమయంలో కళ్లకు రక్షణగా కళ్లజోడును ధరించాలి. రక్తాన్ని పలుచగా చేసే మందులు వాడే వారు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. కంటిలో ఆకస్మాత్తుగా కనిపించే ఈ ఎర్రటి మచ్చ చాలా సందర్భాల్లో ప్రమాదం కాదు. ఇది చిన్న రక్తనాళం పగిలి ఏర్పడే సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ మాత్రమే అని సాధారణంగా దానంతట అదే తగ్గిపోతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ సమస్య పదే పదే రావడంతో పాటు నొప్పి, చూపులో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## కాస్త చల్లబడండి



శీతాకాలం ముగిసింది. ఎండాకాలం మొదలైంది. వాతావరణం మారినప్పుడు శరీర అంతర్గత వ్యవస్థలు బాహ్య వాతావరణానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నిస్తాయి. శీతాకాలం నుంచి వేసవికి మారినప్పుడు కొందరికి ఇమ్యూనిటీ పవర్ తగ్గడంతో రోగాల బారిన పడతారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం వస్తాయి. ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు మారుతున్న సీజన్‌కి తగ్గట్టు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఆహారం, హైడ్రేషన్‌పై దృష్టి పెట్టాలి. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ బారినపడతారు. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగినప్పుడు శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అందుకే వేసవిలో ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కాబట్టి ఈ కాలంలో రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి కొన్ని చిటాలు పాటిస్తే సరిపోతుంది. ఉసిరి, నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అలాగే జామపండ్లు ఎక్కువగా తినాలి. వైరస్ నుంచి బయటపడేందుకు జింక్ ఉన్న బాదం పప్పు, జీడిపప్పు, గుమ్మడి గింజలు, వాల్ నట్స్ తీసుకోవాలి. ఇక శరీర బలం కోసం పప్పులు, గుడ్లు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండేవాటిని ఆశ్రయించాలి. పెరుగు లేదా పులియబెట్టిన ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. వేసవికాలంలో చెమట ఎకువగా పడుతుంది. ఇది డీహైడ్రేషన్, తకువ రక్తపోటు, అలసట, తలనొప్పి, వడదెబ్బకు దారితీస్తుంది. ఈ సమస్యలు రాకుండా నీరు తాగడం చాలా ముఖ్యం. రోజులో కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మామిడి పన్నా, మజ్జిగ వంటి సహజ పానీయాలు తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో చల్లని నీరు తాగితే గొంతు నొప్పి రావొచ్చు. కాబట్టి, గోరువెచ్చని నీరు తాగడం మంచిది. మీతో పాటే ఒక వాటర్ బాటిల్ ఉంచుకోండి.

# రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించాలి

- **సిఐటియు వినతి**

జ్యోతి నగర్, ఎన్టిపిసి మార్చి 11: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం రైల్వే ఆర్ఓహెచ్ డిపోలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస బోనస్ 8.33 శాతం చెల్లించేలా రైల్వే అధికారులను ఆదేశించాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)ను సిఐటియు నాయకులు కోరారు. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) విశ్వ భూషణ్ పృష్టి రామగుండం పర్యటనకు వచ్చిన సందర్భంగా మంగళవారం రాత్రి ఎన్టిపిసి జ్యోతిభవన్ గెస్ట్ హౌస్‌లో సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంట్రాక్ట్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. రామగుండం రైల్వే ఆర్ఓహెచ్ డిపోలో రైల్వే వ్యాగన్ మెయింటెనెన్స్ పనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస బోనస్ చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు, యూనియన్ సలహాదారు ఎన్. బిక్షపతి, యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, కోశాధికారి కె. తిరుపతి కోరారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ వర్తింపజేయాలని సిఐటియు పలు పోరాటాలు నిర్వహించిందన్నారు. స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మంచిర్యాల -- రామగుండం వద్ద వివాదం నమోదు చేసి చర్చలు కూడా జరిపినట్లు తెలిపారు. గత ఆరు నెలలుగా పలుమార్లు సమన్వయ సమావేశాలు జరిగినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ఒకే కాంట్రాక్టర్ వివిధ విభాగాల్లో పనులు చేపడుతున్నప్పటికీ ఒక విభాగంలో మాత్రమే బోనస్ చెల్లించి, మిగతా విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు చెల్లించడం లేదని తెలిపారు. టెండర్‌లో బోనస్ అంశం లేదని కాంట్రాక్టర్ చెబుతుండగా, రైల్వే యాజమాన్యం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాలేదని అధికారులు చెప్పడం వల్ల సమస్య కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కు తగిన ఆదేశాలు జారీ చేసి అన్ని కాంట్రాక్ట్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.



# కార్మికుల హక్కులపై ఢిల్లీలో కీలక సమావేశం...

- **ఎనర్జీ మైనింగ్ రంగాల్లో కాంట్రాక్ట్ కార్మికుల న్యాయ సమ్మత మార్పుపై చర్చలు...**
- **ఇండస్ట్రియల్ గ్లోబల్ యూనియన్ ఆవిర్భావం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎనర్జీ మైనింగ్ సెక్టార్ లో పనిచేస్తున్న కార్మికులు కాంట్రాక్ట్ కార్మికుల కు న్యాయ సమ్మత మార్పుల విషయమై ఇండస్ట్రియల్ గ్లోబల్ యూనియన్ ఆవిర్భవించింది. కార్మికుల హక్కులు, సామాజిక భద్రత మరియు మెరుగైన పని పరిస్థితులపై చర్చించేందుకు ఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. అంతర్జాతీయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశం మార్చి 10, 11 తేదీలలో ఢిల్లీలోని క్రౌన్ ప్లాజా హోటల్‌లో జరిగింది. ఆసియా--పసిఫిక్ ప్రాంతానికి చెందిన వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు కార్మిక సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా న్యాయసమ్మత మార్పు అనే అంశంపై విస్తృతంగా చర్చించారు. పరిశ్రమల్లో జరుగుతున్న మార్పుల వల్ల కార్మికుల ఉపాధికి నష్టం కలగకుండా, వారి జీవనోపాధి భద్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. అలాగే కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలు, కనీస సౌకర్యాల లేమి వంటి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఇదే సందర్భంగా కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించడం అత్యంత అవసరమని సమావేశం అభిప్రాయపడింది. పెన్షన్, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా వంటి సదుపాయాలు అన్ని రంగాల కార్మికులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో మెరుగైన వాతావరణం ఉండాలని, కార్మికుల కష్టానికి తగిన గౌరవప్రదమైన వేతనం ఇవ్వాలని ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరపడం లేదని, కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా హాజరై కార్మికుల సమస్యలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



# 16న జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నను జయప్రదం చేయండి

- **ఐ కృష్ణ ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ముఖ్యుల సమావేశం గోదావరిఖనిలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఐఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణలి మాట్లాడుతూ...కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులు గా మార్చి కార్మికుల ను బానిసలుగా మార్చే కుట్రకు పూనుకున్నాడనీ 2026 ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి వస్తున్న లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి ఉరి తాళ్ళు కానున్నాయని కనుక ఈ దేశ కార్మిక వర్గానికి మరణ శాసనాలైనా నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని భారత కార్మిక సంఘాల సమస్య (ఐ ఎఫ్ టీ యు) డిమాండ్ చేస్తుంది. గత ప్రభుత్వ రూపొందించిన రూల్స్ రద్దు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడులను అమలు చేయమంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ లో కార్మికుల వేతనాలు, పని పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెంచే అంశాలు ఏమైనా ఉన్నాయా అంటే భూతద్దం వేసి చూసిన కనబడవని కార్మికుడు కార్మిక సంఘాల నిర్వచనాలనే పూర్తిగా ఈ కోడ్స్ మార్చేశాయని వేతనాల విషయంలో యాజమాన్యాలది పూర్తి బాధ్యత అని అన్ని రకాల వివాదా అంశాలపై తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వాదేనని ఈ కోడ్స్ పేర్కొంటున్నాయని అన్నారు కార్మిక చట్టాల భౌతిక ఉనికిని అస్తిత్వాన్ని ధ్వంసం చేసే కార్మిక వర్గం మౌలిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై సమరశీల కార్మిక పోరాటాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు నాలుగు లేబర్ కోడుల రద్దుకై మార్చి 16న ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ వద్ద మహాధర్నను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఈ నరేష్, బి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, నాయకులు ఎస్ ప్రసాద్, బొట్టు రవి కుమార్. తదితరులు పాల్గొన్నారు.




## మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాలలో వీ హబ్ వారిచే శిక్షణ తరగతులు ప్రారంభం

పెద్దపల్లి ప్రతినిధి మార్చి 11 అక్షరం న్యూస్;

మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో వీహబ్ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థినిలకు జాబ్ రెడీనెస్ అను అంశంపై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఇందులో భాగంగా వీ హబ్ యొక్క రిసోర్స్ పర్సన్ సూహిత గారు మాట్లాడుతూ కళాశాలలో వీహబ్ కి సంబంధించి అత్యాధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. ఈ యొక్క శిక్షణ తరగతులు వారం రోజుల పాటు కొనసాగుతాయని మరియు విద్యార్థినిల నైపుణ్యం మెరుగుపరచుటకై మరిన్ని శిక్షణలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ తమ కళాశాల పెద్దపల్లి జిల్లాలో మొదటి కళాశాలగా వీహబ్ వారిచే వీశిఖ కుదుర్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఎ. నవత గారు మాట్లాడుతూ వీ హబ్ యొక్క ప్రణాళిక విద్యార్థినిల ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో 100% ప్లేస్మెంట్ లక్ష్యంగా అత్యుత్తమ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఇందుకు గాను వీహబ్ యొక్క తోడ్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కన్నం. వెంకటేశ్వర్లు, అనిల్, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగులు, వారి బంధువులకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించేందుకు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ఎమ్మెల్యే ఎం. రాజ్ ఠాకూర్ బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఆసుపత్రికి వచ్చే పేద మరియు మధ్యతరగతి ప్రజలకు పరిశుభ్రమైన, తక్కువ ధరలో భోజనం అందించేందుకు ఈ క్యాంటిన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నిర్వహించబడే ఈ క్యాంటిన్ మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ, మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతల రాజేష్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ప్రజలు పాల్గొన్నారు.

## గంగిపల్లి కవిత కుమార్ ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 34వ డివిజన్ కార్పొరేటర్ స్వప్న ప్రియ -- భరత్ గౌడ్ చేతుల మీదుగా గంగిపల్లి కవిత కుమార్ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వప్న ప్రియ -- భరత్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి, ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి స్వంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, పేదల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరి నిత్యం ప్రమాదాలు జరుగుతున్న వీర్లపల్లి రోడ్డును నూతనంగా నిర్మించాలి

- **పేరు గొప్ప ఊరు దిబ్బలా ఉంది.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిస్థితి...**
- **వీర్లపల్లి రోడ్డును నిర్మించి ప్రజల, కార్మికుల ప్రాణాలను కాపాడండి...**
- **సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజా సంక్షేమమే ధ్యేయమని గద్దెనెక్కిన పాలకులు నిత్యం ప్రమాదాల బారిన పడి ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న అటు పాలకులు కాని ఇటు ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21,22,డివిజన్ల పరిధిలో గల వీర్లపల్లి, లక్ష్మీపురం రోడ్డుపై నిరంతరం మార్కండేయ కాలనీ, దుర్గానగర్, అడ్డగుంట పల్లి, లూర్దు నగర్, శాంతి నగర్, గౌతమి నగర్ ఎల్కల పెల్లి గేట్ , నుండి అనేక మంది సింగరేణి మరియు ఆర్ ఎఫ్ సీ ఎల్ కార్మికులు డ్యూటీలకు వెళుతుంటారని, ప్రజలు తమ అవసరాల కోసం ఇదే మార్గం గుండా ప్రయాణిస్తుంటారని ఆయన తెలిపారు. కార్మికులే కాకుండా వివిధ పాఠశాలలకు,కళాశాలలకు కూడా అనేకమంది విద్యార్థులు ఈ దారి నుండే ఆటోలలో,స్కూల్ బస్ ల్లో వెళుతుంటారని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం,గోదావరి ఖని లో ముఖ్యమైన ఈ రోడ్డు ను పాలకులు మరియు అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఆర్ ఎఫ్ సీ ఎల్ గోడ పక్కనుండి ఐదు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డును వెంటనే నూతనంగా నిర్మించి ప్రజలు, కార్మికులు, విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని రామగుండం ఎం ఎల్ ఏ ను మరియు మేయర్, డిప్యూటీ మేయర్ లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేత్రదానం మహా పుణ్యకార్యం..!

- ఘనంగా నేత్రదాత జక్కం ప్రేమలత సంస్మరణ సభ
- కుటుంబ సభ్యులకు అభినందనలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేత్రదానం మహా పుణ్యకార్యమని గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి.మాధవరావు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి అన్నారు. ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జక్కం మారుతి సతీమణి ప్రేమలత ఈ నెల 1న అకాల మరణం చెందగా, బుధవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాత ప్రేమలతకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దుఃఖ సమయంలో కూడా ప్రేమలత నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నేత్రదానం ద్వారా ఇతరులకు వెలుగు నింపడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. ప్రేమలత భర్త జక్కం మారుతి, కుమారులు సతీష్--సరిత, సురేష్--సంతోషి తో దితో ం ల న ం అ భి న ం ది ం చా ర ు. అనంతరం సదాశయ ఫౌండేషన్ తరఫున వారికి అభినందన పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా జర్నలిస్టు సంఘం ఎథిక్స్ కమిటీ కో-కన్వీనర్ పందిళ్ల శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పూదరి కుమార్, జర్నలిస్టులు జక్కం సత్యనారాయణ, రాంశంకర్, మల్లిక్ మామిడి కుమార్ రాజ్ కుమార్ కార్పొరేటర్ భరత్ గౌడ్ అఖిల గాండ్ల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి కూతురు లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వెంకట్రాజం, డాక్టర్ లెక్కల నగేష్ ప్రతినిధులు నూడిగొండ ప్రకాష్ పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్ష పదవికి కోలేటి రమేష్ నామినేషన్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 11 అక్షరం న్యూస్;


తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర అధ్యక్ష పదవికి పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం పూర్వపు మరియు గౌరవ అధ్యక్షులు కోలేటి రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని చింతల్ బస్తీలో ఉన్న ఆర్యవైశ్య భవన్‌లో నామినేషన్ దాఖలు ప్రక్రియ నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించగా, కోలేటి రమేష్ రాష్ట్ర అధ్యక్ష పదవికి తన నామినేషన్‌ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రస్తుత అధ్యక్షులు నలుమచు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఓజ్జల సదానందం, వేనిశెట్టి నటరాజశేఖర్, కోలేటి సంతోష్ కుమార్, 'వైశ్య కిరణం' పత్రిక సంపాదకులు బళ్ళు చంద్ర ప్రకాష్ గుప్తా, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని నీరా కేఫ్ నిర్వహణకు టెండర్లు

పెద్దపల్లి ప్రతినిధి మార్చి- 11 అక్షరం న్యూస్;

హైదరాబాద్‌లో గల నీరా కేఫ్‌ను రెండు సంవత్సరాల పాటు లీజు ప్రాతిపదికన నిర్వహించుటకు గాను గీతా పారిశ్రామిక సంఘాల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. టెండర్ ప్రక్రియలో భాగంగా టెక్నికల్ బిడ్ సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. టెక్నికల్ బిడ్ కోసం రూ.1000 డిమాండ్ డ్రాఫ్ట్‌ను వీణ, TG Toddy Tappers Co-op Finance Corporation Ltd., Hyderabad (Neera Cafe) పేరిట సమర్పించాలి. అదనంగా టాడీ సహకార సంఘం మనుగడలో ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ సర్టిఫికేట్, లైసెన్స్, కుల ధృవీకరణ పత్రం, గుర్తింపు కార్డు సమర్పించాలి. అలాగే రూ.2 లక్షల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (జువీణ) ను వీణ, ం+ుజఖీజ, ఎఎవతీుఎ్ఖ పేరిట చెల్లించాలి. సంఘం తీర్మానం చేసిన లేఖతో పాటు ఈ వ్యాపారంలో అనుభవం ఉంటే సంబంధిత సర్టిఫికేట్ జత చేయాలి. బిడ్ దాఖలు ప్రక్రియ మార్చి 9, 2026 నుంచి ప్రారంభమై మార్చి 18, 2026 మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుంది. టెక్నికల్ బిడ్‌లను మార్చి 20, 2026న ఓపెన్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు ష్ఖ్స్ట్రషెటఎ.ఎశీఎ?? వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లోని ూఋూను సంప్రదించాలని సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ ఎల్కలపల్లి గేట్ జిపి ప్రాంతంలోని ఎఫ్సీఐ జిల్లా పరిషత్ హై స్కూల్ రామగుండం ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్ నకు సంబంధించిన హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 21 డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విమల మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ కార్పొరేటర్ స్వరూప సతీష్‌మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా చక్కగా ప్రిపేర్ అయ్యి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాల్సిందిగా కోరారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మల్లయ్య

- ...తడి--పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని పట్టణ ప్రజలకు పిలుపు



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 11 అక్షరం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కునారం రోడ్డులో ఉన్న పబ్లిక్ టాయిలెట్ వద్ద మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా తమ ఇండ్లలో నుండి వచ్చే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్, నల్లాల పద్మ--సురేష్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు.

## కట్ట మైసమ్మ ఆలయానికి స్టీల్ రేలింగ్ పనుల ప్రారంభం

- ..దాతలైన బాకం ఓం ప్రకాష్--సుమలత
- దంపతులకు ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 11 అక్షరం ప్రతినిధి;

పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఉన్న కట్ట మైసమ్మ ఆలయానికి స్టీల్ రేలింగ్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రారంభించారు. ఈ పనులు దాతలైన బాకం ఓం ప్రకాష్--సుమలత దంపతుల సహకారంతో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ ఆలయ పరిసరాల అభివృద్ధికి సహకరించిన బాకం ఓం ప్రకాష్ దంపతులకు పట్టణ ప్రజల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కట్ట మైసమ్మ అమ్మవారి దీవెనలు రేలింగ్ దాతలైన బాకం ఓం ప్రకాష్ దంపతులతో పాటు పెద్దపల్లి పట్టణ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్, మొలుగురి కమల్, మంథని నర్సింగ్, నల్లాల పద్మ--సురేష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, గందు రంగయ్య, రామ్మూర్తి, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 10 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మీ నగర్ అభివృద్ధి కొరకు కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు కృషిచేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న ల చిత్రపటాలకు బుధవారం లక్ష్మీ నగర్ కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఓసీపీ -1 పబ్లిక్ హియరింగ్ లో లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్రజల సమస్యలపై కలెక్టర్ దృష్టికి యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్, కాలనీ వాసులు, నాయకులు తెలియజేయగా సమస్యల తీవ్రతను గుర్తించి స్వయంగా కలెక్టర్ రత్నాపూర్ ర్ అండ్ ర్ లక్ష్మీ నగర్ ప్లాట్లను సందర్శించి మంత్రి చొరవతో తధానంతరం కాలనీ అభివృద్ధికి గాను ఒక కోటి 50 లక్షల రూపాయలను లక్ష్మి నగర్ అభివృద్ధికి కేటాయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ధర్మ వెంకటేష్, వార్డు సభ్యులు కండే గట్టయ్య, రామగిరి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరు అవినాష్, మాజీ సర్పంచ్ కేక్కర్ల శ్రీనివాస్, యూత్ మాజీ వార్డ్ మెంబర్ కోడారి సది, నాయకులు భోగే ప్రకాష్, కుంట చక్రవర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుద్దార్తి శీను, అబ్బ తిరుపతి కనవేనా సది, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.ఎల్.ఓ ల యాప్ లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరి

- డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 10 అక్షరం న్యూస్:

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(ఎస్ఐఆర్) యాప్ లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరని రామగిరి డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో బుధవారం ఎస్ఐఆర్ యాప్ పై బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. రామగిరి మండలంలో 15 గ్రామ పంచాయితీలలో 42 మంది బిఎల్ఓ లు పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. బీహార్, ఉత్తరప్రదేశ్ లో ఈ యాప్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. 2002 సంవత్సరం తరువాత ఓటర్ల లిస్ట్ లో ఉన్న వారిని గుర్తించి స్థానికంగా ఉంటే మ్యాపింగ్ చేయాలని సూచించారు. స్థానిక గ్రామాల్లో కోడళ్ళుగా వచ్చిన వారి ఓటు ఉంటే వారి తల్లితండ్రుల గ్రామంలో ఎపిక్ నెంబర్ ఉంటే చూసి మ్యాపింగ్ చేయాలన్నారు. త్వరలో ఈ యాప్ క్లోజ్ అవుతే ఇబ్బందులు ఏర్పడుతాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని బిఎల్ఓ లు త్వరగతిన మ్యాపింగ్ చేయాలనీ ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జీపీవో పెరుక వెంకటేశ్వర్లు, రికార్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి, బిఎల్ఓ లు కొండపర్తి శ్రీనివాస్, గడ్డం సునీత, పంజా శాంత, అంగురి విజయలక్ష్మి, మేడ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పంప్ ఆపరేటరులే కీలకం...వారి సేవలు ఆమోగం

- ఘనంగా ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 10 అక్షరం న్యూస్:

రామగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపు ఆపరేటర్లను ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే సందర్భంగా గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ కండే సంజీవ్, కొండ.శంకర్ లను సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్ లు సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజలకు తాగునీరు నిరంతరం అందేలా కష్టపడుతున్న పంప్ ఆపరేటర్ల సేవలు ఎంతో గొప్పవన్నారు. వారి శ్రమ వల్లే గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. ఇలాంటి సేవాభావం కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి సేవ చేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేవుడు ఇచ్చిన దాంట్లో పేదవారి హక్కు కూడా ఉంది....

- బివియల్ కుమార్, షేఖ్ అబ్దుల్ బాసిత్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 11/ అక్షరం న్యూస్ - :


కరస్పాండెంట్ మోడ్రన్ ఇఖ్రా స్కూల్ తరుపున మేదర్ బస్తి 53 వార్డు ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష అట్టలు, స్కేల్స్ పంపిణీ చేశారు. బుధవారం స్థానిక మేదర్ బస్తీ ప్రభుత్వ పాఠశాలలో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో, బోగ ప్రసాద్ సౌజన్యం తో పరీక్ష అట్టలు స్కేల్స్, పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ వీ ఎల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ఎదో ఒక రూపంలో సహాయం చేస్తున్న ప్రసాద్ కి అబ్దుల్ బాసిత్ కు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకుని వారికి తిరిగి బహుమానంగా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ ఉన్నంతలో ఇతరులకు ముఖ్యంగా విద్యార్థులకు చదువుకు సహాయం చేయడం లో మనస్సు కు లభించే ఆత్మ సంతృప్తి అనంతమైనది అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి స్కూల్ కు, మేదరబస్తి కి మంచి పేరు తెవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ 53వ వార్డు కౌన్సిలర్ బండి నరసింహ రావు మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఇలా సేవ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, వీరబాబు , శ్రీనివాస్ రావు, నాగేశ్వరరావు, విమల. జమాతే ఇస్లామి కొత్తగూడెం అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దాని, రియాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుబెల్లి క్రాస్ రోడ్డు వద్ద ఘోర ప్రమాదం - హెచ్ఎంకు తీవ్ర గాయాలు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి12(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేలుబెల్లి క్రాస్ రోడ్డు సమీపంలో రెండు బైక్‌లు బలంగా ఢీకొన్న ఘటనలో ఒక ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడ్డారుగంగారం మండలం తిరుమలగండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎవీ) కల్తీ ఆనందరావు, తన విధులను ముగించుకుని బైక్‌పై ఇంటికి బయలుదేరారు. వేలుబెల్లి క్రాస్ రోడ్డు సమీపానికి చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ఒక పల్సర్ బైక్ అతివేగంగా వచ్చి అదుపుతప్పి ఆనందరావు ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం ఎంత తీవ్రంగా జరిగిందంటే, ఆనందరావు కాలు రెండు చోట్ల విరిగిపోయింది. శరీరానికి ఇతర ప్రాంతాల్లో కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, ఆయన్ని మెరుగైన చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.

## హరితహారం మొక్కల తొలగింపు




శంకరపట్నం/కరీంనగర్/మార్చి 11/ అక్షరం న్యూస్ :-

శంకరపట్నం మండలం అంబాలపూర్ లో రోడ్డు పక్కన నాటిన హరితహారం మొక్కలను ఉప సర్పంచ్ ఏకపక్షంగా తొలగించారు. హరితహారంలో భాగంగా అంబాలాపూర్ లో పెద్ద ఎత్తున మొక్కలు నాటించారు. అంబాలాపూర్ రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున వివిధ రకాల మొక్కలను నాటించారు. సంవత్సర కాలంగా వాటిని గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో నీరు పోసి, ట్రీగాడ్స్ ఏర్పాటు చేసి సంరక్షించారు. ఏపుగా పెరిగిన ఈత చెట్లు లు పలు రకాల పూల మొక్కలను ఉప సర్పంచ్ స్థలాల అభివృద్ధి పేరుతో రోడ్డు పక్కన నాటిన మొక్కలను పూర్తిగా తొలగించారు. సుమారుగా 10-15 వరకు వివిధ రకాల మొక్కలను తొలగించినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి మొక్కలు నాటుతుంటే తొలగించడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 166 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్‌డీఓ వద్ద నమోదు చేయాలి
- సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-11 అక్షరం న్యూస్;

జిల్లాలో సీనియర్ సిటిజన్‌ల నుండి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వయో వృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఆర్‌డీఓ కార్యాలయంలో 130 కేసులు నమోదు కాగా వాటిలో 121 కేసులు పరిష్కరించగా 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మంథని ఆర్‌డీఓ కార్యాలయంలో 28 కేసులు నమోదు కాగా వాటిలో 26 కేసులు పరిష్కరించగా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, అలాగే అప్పీలేట్ కేసులు 19 నమోదు కాగా అన్ని 19 కేసులు పూర్తిగా పరిష్కరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 166 కేసులకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం వృద్ధుల ఫిర్యాదులను ట్రిబ్యునల్‌లో క్షుణ్ణంగా విచారించి, తల్లిదండ్రుల పోషణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలదేనని స్పష్టం చేస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రోజు కొట్టె రాజయ్య, గా/శీ రాయమల్లు (96) గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎవరూ తనను పట్టించుకోవడం లేదని తెలియజేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ గారు కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. రాజయ్య గారి పేరుపై ఉన్న భూమిని వారికే అమ్ముకునే హక్కు ఉందని, ఆ భూమి ద్వారా వచ్చే డబ్బును రాజయ్య గారి పేరుపై బ్యాంకులో జమ చేసి భద్రపరచాలని ఆదేశించారు. అలాగే తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ పూర్తి బాధ్యత కుమారులదేనని, ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా శిక్షలు తప్పవని కుటుంబ సభ్యులకు హెచ్చరించారు. వయో వృద్ధులు తమ పిల్లలు సరైన విధంగా చూసుకోవడం లేదనే ఫిర్యాదులను ముందుగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) వద్ద నమోదు చేయాలని, అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. నేరుగా జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయకుండా ఈ విషయాన్ని వయో వృద్ధులు గమనించాలని తెలిపారు.

# లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం





జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ 21వ డివిజన్ లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, కంటి, దంత, పిల్లల వైద్య నిపుణులు సేవలు అందించారు. మొత్తం 252 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించారు. అలాగే ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు ఇచ్చి, వ్యాధులపై క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజమౌళి, యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి. మానికేశ్వర్ రెడ్డి, ఎస్టిఎల్‌సి గోపికృష్ణ, సూపర్వైజర్లు ఎన్. పారిజాతం, ఎం. తిరుపతి, ఫార్మసిస్ట్ శ్రావణ్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, స్టాఫ్ నర్స్ అనూష, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ వేడుకలు

- జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)
- ముస్లిం సోదరులందరికీ రంజాన్ పవిత్ర మాస శుభాకాంక్షలు
- జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్





కరీంనగర్/జమ్మికుంట/మార్చి 11/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో ముస్లిం పాత్రికేయులకు అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్, హాజరై వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. రంజాన్ మాసంలో సూర్యాస్తమయం తర్వాత ముస్లింలు తమ రోజా (ఉపవాసం) విరమించే భోజనాన్ని “ఇఫ్తార్” అని పోస్తారు ఇది రోజంతా ఆకలి, దప్పులతో గడిపిన తర్వాత తీసుకునే ప్రధాన ఆహారం సాధారణంగా ఖర్జూరాలు, నీటితో ఉపవాసం మొదలుపెట్టి, కుటుంబం, బంధు మిత్రులతో కలిసి ఇఫ్తార్‌ను ఆనందంగా జరుపుకుంటారు. ఈ రంజన్ మాసం మొత్తం రోజా ఉండే ముస్లిం సోదర,సోదరీమణులను ఆ అల్లా చల్లగా చూడాలని మరియు జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యు ఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాపూరావు, జిల్లా నాయకులు ఖాజా ఖాన్ హుజరాబాద్ నియోజకవర్గం కార్యదర్శులు, ఏబూసి సంపత్, భూపతి సంతోష్, ఆరికెల్ల భానుచందర్, దొడ్డె రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, బడుగు రవికుమార్, ఎమ్ ఏ రషీద్, రచ్చ రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెగిపోయిన చెరువు కట్టను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మార్చి 12(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని జంగావాణి గూడెం (రాంపూర్) గ్రామ పంచాయతీ పరిధిలో గల ఉడుగు చెరువు కట్టను ఇరిగేషన్ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు, వరద ఉధృతికి ఈ చెరువు కట్ట తెగిపోవడంతో సుమారు 500 ఎకరాల ఆయకట్టు సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

### క్షేత్రస్థాయిలో పరిశీలన

స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఇరిగేషన్ శాఖ డి.ఇ (ఇజు) రాజు, ఏ.ఈ (ూజు) శ్రావణి క్షేత్రస్థాయిలో పర్యటించి కట్ట దెబ్బతిన్న తీరును పరిశీలించారు. చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని, దీనివల్ల వందలాది ఎకరాల సాగు భూమికి నీరందుతుందని అధికారులు ఈ సందర్భంగా గుర్తించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొంది సోనీ రాజు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చెరువు కట్ట తెగిపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని కోరారు. దీనికి అధికారులు స్పందిస్తూ.. నివేదికను ఉన్నతాధికారులకు పంపి, త్వరలోనే మరమ్మతు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అన్న మాట ప్రకారం.. 15 రోజుల్లోనే...

- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మలతో కలిసి వెలుగుమట్ల నిర్వాసితులకు పట్టాల పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి ..
- కబోదుల' పాలనలో పేదోడి ఘోష.. 'ఇందిరమ్మ' రాజ్యంలో పట్టాల పండుగ..
- కూల్చినోళ్లే నీతులు చెబుతారా?.. విపక్ష నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు..
- పగటి కలలు కనకండి.. 'రెడ్ బుక్' రాసే నైతిక హక్కు మీకు ఎక్కడుంది? అంటూ ఘాటు విమర్శలు..





ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ మార్చి 11/ అక్షరం న్యూస్ – : "రాజకీయం అంటే గద్దెనెక్కి దొరతనం చేయడం కాదు.. పేదోడి కన్నీరు తుడవడం. ఈ నెల 1వ తేదీన ఇదే వేదిక మీద నుంచి హామీ ఇచ్చాను.. 15 రోజుల్లోపు మీ సమస్య పరిష్కరిస్తానని. అన్న మాట ప్రకారం, ఇచ్చిన గడువు కంటే ముందే బాధితులుగా ఉన్న నా కుటుంబ సభ్యులను లబ్ధిదారులుగా చూడటం నాకెంతో గర్వంగా ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు." బుధవారం ఖమ్మం ఐడిఓసిలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన 311మంది వెలుగుమట్ల నిర్వాసితులకు ఇండ్ల పట్టాలు, మంజూరు పత్రాలను అందజేశారు.

### కళ్లుండి చూడని కబోదులు!

గత ప్రభుత్వ పదేళ్ల వైఫల్యాలపై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు. "2017 నుంచి ఈ ఆడబిడ్డలు తాగడానికి నీళ్లు లేక, పాములు, జెర్రుల మధ్య నరకం అనుభవిస్తుంటే గత ప్రభుత్వానికి కళ్లు కనపడలేదా? కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవహరించారు. 2023లో ఇదే కాలనీని కూల్చేయడానికి ప్రయత్నించినప్పుడు పేదలు మిమ్మల్ని ప్రతిఘటిస్తే తోకముడుచుకుని వెళ్లిన మీరు, ఈరోజు పేదోడి గురించి అవాకులు చెవాకులు పేలుతారా? మీకు ఆ నైతిక హక్కు ఎక్కడుంది?" అని మండిపడ్డారు.



### పగటి కలలు.. 'రెడ్ బుక్' హెచ్చరికలు!.

ప్రతిపక్ష నేత 'రెడ్ బుక్' రాస్తాననడంపై పొంగులేటి ఎద్దేవా చేస్తూ ఘాటుగా స్పందించారు. చీకటి పడకముందే ఎండలో పగటి కలలు కంటున్నారు. నేను ముఖ్యమంత్రినో, కాబోయే ముఖ్యమంత్రినో ఊహాల్లో ఊగిసలాడకండి. మీ రెడ్ బుక్కులు రాసేదో.. మీరు వచ్చిన తర్వాత కక్షలు చూపించే కార్యక్రమమో.. అసలు అటువంటి అవకాశం తెలంగాణ ప్రజలు మీకు ఇవ్వరు. మీ పగటి కలలు కలలుగానే మిగిలిపోతాయి. మీ దొరల పోకడలు ఇక సాగవు" అని హెచ్చరించారు.

### అర్హతే మా ప్రామాణికం..

రాజకీయ కక్షసాధింపులు ఉండవని మంత్రి స్పష్టం చేశారు. చివరికి మా మీద దుమ్మెత్తి పోసిన వాళ్లయినా సరే.. వారు నిజంగా అర్హులై ఉంటే చాలు, కడుపున



పెట్టుకుని వారికి పట్టాలు ఇచ్చాం. ఇది పేదోడి దీవెనలతో వచ్చిన ప్రజా ప్రభుత్వం. 311 మందికి ఇక్కడే స్థలంతో పాటు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఉన్న మరో 101 మందికి వారి వారి గ్రామాల్లోనే ఇందిరమ్మ మంజూరు పత్రాలు పంపామన్నారు. పేదోడి సొమ్ము దోచుకున్న కేటుగాళ్లు ఎంతటి వారైనా సరే.. ఉక్కుపాదంతో తొక్కి, ఆ సొమ్మును తిరిగి ఇప్పించాలని సీపీకి స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

### యుద్ధ ప్రాతిపదికన మోడల్ కాలనీ..

కేవలం పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకోమని, వారం రోజుల్లోనే తాగునీరు అందిస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజీతో పాటు స్కూల్, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజా

# ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 1 అక్షరం న్యూస్ –:

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రేపు నిర్వహించు సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు .నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సహా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందువల్ల ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలు, వాటి అమలు విధానం, లబ్ధిదారులు వాటిని ఎలా పొందగలరు వంటి అంశాలపై సమగ్రంగా వివరించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధుల పాత్రపై స్పష్టమైన



అవగాహన కల్పించడంతో పాటు 99 రోజుల ప్రజాపాలన కార్యాచరణ ప్రణాళికపై కూడా పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 10 ప్రధాన అంశాలు, వాటి ప్రాధాన్యతను ప్రజా ప్రతినిధులకు వివరించాలని తెలిపారు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించిన చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, ఉచిత విద్యుత్ సదుపాయం,మహాలక్ష్మి పథకం,అలాగే విద్య, వైద్య శాఖల ద్వారా అమలు చేస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారో సంబంధిత వివరాలు కూడా అందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి తగిన సౌండ్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్‌లు, భోజనం, అల్పాహారం, స్నాక్స్ తదితర ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని చెప్పారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి ఐడి కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

పెద్దపల్లి టౌన్ మార్చి11 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని ఎంబీ గార్డెన్ వేదికగా బుధవారం సాయంత్రం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ శ్రీమతి దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. సాయంత్రం వేళ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలను విరమించగా, వారికి ఆమె స్వయంగా పండ్లను, పానీయాలను వడ్డించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దాసరి ఉష ప్రసంగిస్తూ పవిత్ర రంజాన్ మాసం కేవలం ఉపవాస దీక్షలకే పరిమితం కాదని, ఇది మానవత్వానికి, క్రమశిక్షణకు మరియు తోటివారికి సహాయం చేసే దానగుణానికి ప్రతీక అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతిలోని గొప్పతనమని, ఈ ఇఫ్తార్ విందు గంగా-జమునా తెహజీబ్ ను ప్రతిబింబిస్తోందని ఆమె పేర్కొన్నారు. మైనార్టీ యువత



సమాజ సేవలో ముందుండాలని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఐక్యతను చాటడం అభినందనీయమని ఆమె యువతను ఉత్సాహపరిచారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లాహ్ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ ప్రతినిధులు ఎండి మొహిద్,సయ్యద్ మసీద్ మాలిక్, బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, బీసీ జేఏసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధి అలువాల రాజేందర్, బీసీ జేఏసీ యాదవ సంఘం జిల్లా కన్వీనర్ సలేంద్ర కొమురయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, బొల్లం భూమేష్,కూకట్ల నవీన్ కుమార్, శ్రావణ్, భూమయ్య, వివిధ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వాణి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

రామగిరి పెద్దపెల్లి జిల్లా మార్చ్ 11 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో బుధవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్య డైరెక్టర్ పెద్దపల్లి జిల్లా మాజీ మున్సిపాలిటీ చైర్పర్సన్ దాసరి మమత హాజరై చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సింగరేణి పరిసరాల ప్రాంతమైన కాలనీ గ్రామాల ప్రజలకు అత్యుత్తమ విద్యను అందించేందుకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేతృత్వంలో దాసరి ప్రశాంత్ సారాధ్యంలో ట్రినిటీ విద్యాసంస్థలు విద్య మరియు సాంకేతిక అభ్యాసాలలో జిల్లాలోనే ముందుందని ఆమె తెలిపారు. అదేవిధంగా చిన్నారుల అత్యుత్తమ విద్యను వారి ఎదుగుదల నుండే ప్రారంభించేందుకు తినేటివిద్య సంస్థల్లో ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు ఆమె తెలిపారు. ఎందుకు సహకరించిన సహచర ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీకి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 11/అక్షరంన్యూస్:

విద్యార్థులు ఇష్టపడి చది వితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అ నుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని ల క్ష్యాన్ని సాధించేంతవరకు ఇష్టపడి చదవా లని కెరీర్ గైడెన్స్ నిర్వాహకులు గంగాధర్ విద్యార్థులకు సూచించారుబుధవారం ఎ ల్లారెడ్డి మోడల్ స్కూల్లో కెరిర్ గైడెన్స్ తో పాటు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు విద్యార్థులు ప్రతిరోజు అనుకున్న ల క్ష్యంసాధించడం కోసం ఇష్టపడి నేర్చుకోవా లని అన్నారు లక్ష్యంపెద్దదిగా ఎంచుకోవాల ని చిన్నదిగాఉండకూడదనిఅన్నారు ప్రపం చంలో జీవించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని మంచి అవకాశాన్ని ఎంచుకో వాలనిసూచించారుఈకార్యక్రమంలో ప్రిన్సి పల్ గాంధీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 11: మహిళా సంఘం సభ్యులకు వడ్డీలేని రుణాలను అందించి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు అన్నారు. మండలం లోని శివాజీనగర్ లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే మహిళా సంఘం భవన నిర్మాణానికి రాంబాబు బుధవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, ఇందులో భాగంగానే మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు వ్యాపార, వాణిజ్య రంగాలలో వారిని భాగస్వాములను చేసి ఆర్థిక ప్రగతి సాధించడానికి బస్సులను కొనుగోలు చేసేం దుకు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో రాణించడానికి అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి, కొమురవెల్లి దేవస్థాన కమిటీ డైరెక్టర్ గొరిగె రవి. సర్పంచ్ శివరాత్రి సంధ్య కిషన్, ఉప సర్పంచ్ కెమిడీకెమిడి అఖిల, పంచాయతీ కార్యదర్శి రాధిక, వార్డు సభ్యులు మల్లమ్మ. శ్వేత, సోమలక్ష్మి, సుమన్, నాయకులు రంగోజు ఈశ్వరయ్య, అబ్రహం, లోనే రవిందర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణానదిలో పడి అన్నదమ్ముల మృతి

### మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

పల్నాడు,మార్చి11 బర్రెలను మేపేందుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు కృష్ణానదిలో జారిపడి మృతి చెందిన విషాద సంఘటన చింతలపాలెం మండలంలోని చింత్రియాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింత్రియాల గ్రామానికి చెందిన సైదు హుస్సేన్ ఇద్దరు కుమారులు సమీర్ (15), సద్దాం (13) లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో ఉర్దూ మీడియం మాదర్సా పాఠశాలలో చదువుతున్నారు. రంజాన్ సెలవులు రావడంతో స్వగ్రామమైన చింత్రియాల గ్రామానికి వచ్చారు. ఈ సెలవు రోజుల్లో అన్నదమ్ములు ప్రతిరోజులాగే మంగళవారం బర్రెలను మేపేందుకు కృష్ణానది ఒడ్డుకు వెళ్లారు. బర్రెలకు నీరు తాగించేందుకు కృష్ణానది దగ్గరికి తీసుకెళ్తున్న సమయంలో ఒక్కసారిగా సద్దాం జారి నదిలో పడిపోయాడు. అతడిని కాపాడేందుకు అన్న సమీర్ కూడా వెంటనే నదిలోకి దిగాడు. అయితే నది లోతు ఎక్కువగా ఉండడంతో ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, మత్స్యకారులు కలిసి చాలా సేపు నదిలో వెతికారు. అయినప్పటికీ మంగళవారం మృతదేహాలు లభ్యం కాలేదు. బుధవారం ఎన్.డి.ఆర్.ఎఫ్ బృంధం, మత్స్యకారులు, స్థానికులు, పోలీసులు నదిలో సహాయక చర్యలు చేపట్టి ఇరువురి మృతదేహాలను బయటకు తీశారు. ఈ సంఘటనతో మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో దుఃఖ వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నది దగ్గరికి వెళ్లేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం

### ఇద్దరు పంచాయితీ కార్యదర్శులు సస్పెన్షన్

రంగారెడ్డి,మార్చి11 రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' అమలులో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సంబంధిత సిబ్బందిపై వేటు వేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో విఫలమైన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. సరోజపై ఈ చర్యలు తీసుకున్నారు. పై అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే విధులకు గైర్హాజరు కావడం, కార్యాలయ రికార్డుల నిర్వహణలో అస్తవ్యస్తంగా వ్యవహరించడం ఆమె సస్పెన్షన్‌కు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఇదే మండలంలోని కాశిరెడ్డి గూడ పంచాయతీ కార్యదర్శి కె. వాసవాచారి కూడా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు. ప్రజా పాలన లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవ్వడం, రోజువారీ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడంతో ఆయనపై కూడా వేటు పడింది. ఈ నెల 9వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి (డిపివో) సురేష్ మోహన్ ఫరూక్ నగర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో పనుల తీరును పరిశీలించిన ఆయన పలు లోపాలను గుర్తించి కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగానే క్రమశిక్షణా చర్యలు అమలయ్యాయి. కేవలం కార్యదర్శులనే కాకుండా.. పర్యవేక్షణలో విఫలమైన ఉన్నతాధికారులను కూడా కలెక్టర్ వదలలేదు. మండలంలోని కార్యదర్శులకు సరైన దిశానిర్దేశర చేయడంలో విఫలమైన ఫరూక్ నగర్ మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) ఎం. జయంత్ రెడ్డికి ఛార్జ్ మెమో జారీ చేశారు. కందుకూరు మండలంలోని కందుకూరు, ముచ్చర్ల, కొత్తగూడ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను కార్యదర్శులు ఇంద్రసేన రెడ్డి, శ్రీహరి, నరేందర్ గౌడ్లకు డీపీఓ షోకాజ్ నోటీసులు అందజేశారు.

## విపక్ష నేతకే మాట్లాడే అవకాశం ఇవ్వరా ?

### లోక్‌సభ చర్చలో ఎంపి మల్లు రవి

న్యూఢిల్లీ,మార్చి11 లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తీరుపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం న్యూఢిల్లీలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా లోక్ సభలో ఎంపీ మల్లు రవి మాట్లాడారు. పార్లమెంట్ సంస్థలు పార్టీల రాజకీయాలను మించి ఉండాలని అభిప్రాయపడ్డారు. సభలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వ లేదని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల స్వరాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.స్పీకర్ పదవి రాజకీయాలకు అతీతంగా ఉండాలని ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి వ్యాఖ్యానించారు. మహిళా ఎంపీలపై స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. మహిళా ఎంపీల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ ఎంపీ మల్లు రవి విమర్శించారు. ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలపై ఉన్న సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు లేవనెత్తినందుకే సదరు ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలను ఎంపీ మల్లు రవి ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటూ పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 14ను బ్లాక్ డే అనడం తప్పు అంటూ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

## ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి

హైదరాబాద్,మార్చి11 పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్స్ క్రింద ఎస్సీ విద్యార్థులకు బోధనా రుసుములు మరియు మెయింటెనెన్స్ చార్జీలను 2024-25 సంవత్సరం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో చెల్లిస్తున్నాయన్న విషయమూ, అట్టి సొమ్ము విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటికి రూ. 374.00 కోట్ల నిధులు, రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన 83239 మంది ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడమైనది. ఇందులో రాష్ట్రప్రభుత్వం తన వాటా కింద రూ.173.00 కోట్లు విడుదల చేయగా కేంద్రప్రభుత్వం రూ. 201.00 కోట్లు విడుదల చేసింది.

# వేసవిలో సోంపు నీరు ఆరోగ్యానికి వరం





- వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు సహజ రక్షణ
- శరీరాన్ని చల్లబరచే సహజ గుణాలు
- జీర్ణక్రియ మెరుగుపరిచే ఆయుర్వేద సూచన
- ఖాళీ కడుపుతో తాగితే ఎక్కువ ప్రయోజనం

వేసవి కాలంలో వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఈ సమస్యల నుంచి రక్షించుకోవడానికి చాలా మంది నీటి శాతం అధికంగా ఉండే పండ్లు, పానీయాలను తీసుకుంటారు. సాధారణంగా కొబ్బరి నీరు, పుచ్చకాయ వంటి పండ్లను ఎక్కువగా తీసుకుంటారు. అయితే వీటితో పాటు సోంపు నీరు కూడా వేసవిలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం వేసవి కాలంలో శరీరంలో పిత్త దోషం పెరుగుతుంది. దీంతో శరీరంలో వేడి, మంట, ఆమ్లత్వం వంటి సమస్యలు తలెత్తుతాయి. సోంపులో సహజంగా చల్లదనాన్ని కలిగించే గుణాలు ఉండటంతో ఇవి పిత్త దోషాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో సోంపు నీరు తాగితే శరీర ఉష్ణోగ్రత సమతుల్యం అవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. సోంపు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. శరీరం చల్లబడటంతో పాటు తేమ నిల్వ ఉండటానికి కూడా సహాయపడుతుంది. అలాగే శరీరంలో ఉన్న మలినాలను బయటకు పంపే ప్రక్రియలో ఇది సహకరిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా సోంపు నీరు ఉపయోగపడుతుంది. సోంపు నీరు తయారు చేయడం చాలా సులభం. ఒక టీస్పూన్ సోంపు గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టి ఉదయం ఆ నీటిని వడకట్టి ఖాళీ కడుపుతో తాగాలి. కావాలంటే కొద్దిగా వేడి చేసి కూడా తాగవచ్చు. రుచికి కొద్దిగా తేనె లేదా నిమ్మరసం కలిపినా మంచిదే. మరో విధంగా సోంపు గింజలు, పటిక బెల్లం పొడి చేసి చల్లటి నీటిలో నిమ్మరసం కలిపి తీసుకుంటే వేసవిలో శరీరానికి చల్లదనాన్ని అందిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# మహిళల్లో పెరుగుతున్న గుండె జబ్బులు





- లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదం
- మెనోపాజ్ తర్వాత ప్రమాదం మరింత ఎక్కువ
- ఆహారం, వ్యాయామంతో నివారణ సాధ్యం

సాధారణంగా గుండె జబ్బులు పురుషుల్లోనే ఎక్కువగా కనిపిస్తాయని చాలా మంది భావిస్తుంటారు. అయితే ఇటీవల నిర్వహించిన పలు అధ్యయనాలు మహిళల్లో కూడా గుండె జబ్బులు వేగంగా పెరుగుతున్నాయని వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత మహిళల మరణాలకు ప్రధాన కారణంగా ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ నిలుస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధిని కరోనరీ హార్ట్ డిసీజ్ అని కూడా పిలుస్తారు. కరోనరీ ఆర్టరీల్లో కొవ్వు పదార్థం అయిన ప్లాక్ పేరుకుపోవడం వల్ల రక్తనాళాలు సన్నబడిపోతాయి. దీంతో గుండెకు సరైన రక్తప్రసరణ జరగక హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. మహిళల్లో ఈ వ్యాధి లక్షణాలు పురుషుల మాదిరిగా స్పష్టంగా కనిపించకపోవడం వల్ల చాలామంది వాటిని పట్టించుకోరు. అధిక అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, మెడ లేదా వెన్నెముకలో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించినా వాటిని ఒత్తిడి లేదా జీర్ణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. మహిళల గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ రక్తనాళాలు విస్తరించడానికి సహాయపడటంతో పాటు ప్లాక్ పేరుకుపోకుండా కాపాడుతుంది. కానీ మెనోపాజ్ దశ తర్వాత ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గిపోవడం వల్ల గుండె సమస్యల ప్రమాదం పెరుగుతుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, రక్తపోటు పెరగడం, చెడు కొలెస్ట్రాల్ అధికమవడం, ట్రైగ్లిజరాయిడ్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే అధిక రక్తపోటు రక్తనాళాలపై నిరంతరం ఒత్తిడిని కలిగించి ఆర్టరీలను దెబ్బతీస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే ఆర్టరీల్లో ప్లాక్ పేరుకుపోయి రక్తప్రసరణ తగ్గి హార్ట్ ఎటాక్ ప్రమాదం మరింత పెరుగుతుంది. అధిక బరువు, శారీరక చలనం లేకపోవడం, ధూమపానం వంటి అలవాట్లు కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం అవసరం. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి వెంటనే చికిత్స తీసుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్యంతో పాటు జీవన నాణ్యతను మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## సొరకాయ జ్యూస్‌తో ఆరోగ్యానికి మేలు

- మలబద్ధకం, గ్యాస్ సమస్యలకు ఉపశమనం
- గుండె ఆరోగ్యాన్ని కాపాడే పోషకాలు
- ఉదయం పరగడుపున తాగితే ఎక్కువ ప్రయోజనం





సహజంగా లభించే కూరగాయల్లో సొరకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహార పదార్థంగా భావించబడుతోంది. ఇందులో కొవ్వు, సోడియం తక్కువగా ఉండటంతో పాటు నీరు, కరిగే పీచు పదార్థం అధికంగా ఉంటాయి. అందువల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. ఉదయం పరగడుపున సొరకాయ జ్యూస్ తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడంతో పాటు శరీరానికి అవసరమైన పలు పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. సొరకాయలో ఉండే పీచు పదార్థం మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అలాగే జీర్ణ ఎంజైములు ఉత్తేజితం కావడంతో ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. కడుపులో మంట, అజీర్ణం వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. సొరకాయ జ్యూస్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉండటంతో బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహారంగా పరిగణించబడుతోంది. సొరకాయలో పొటాషియం ఉండటంతో శరీరంలో సోడియం ప్రభావం తగ్గుతుంది. దీంతో శరీరంలో అధికంగా నిల్వ ఉండే ద్రవాలు బయటకు వెళ్లి రక్తపోటు నియంత్రణలో ఉండటానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ జ్యూస్‌ను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. శరీరాన్ని శుద్ధి చేసే ప్రక్రియలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరచడంలో సొరకాయ జ్యూస్ ఉపయోగకరంగా ఉంటుంది. సొరకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచి వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఉదయం పరగడుపున ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరం తేమగా ఉండటంతో పాటు పోషకాలు సమర్థంగా అందుతాయి. అలాగే మధ్యాహ్న భోజనానికి 20 నుంచి 30 నిమిషాల ముందు కూడా తీసుకోవచ్చు. అయితే సాయంత్రం సమయంలో తీసుకోవడం కొందరికి జీర్ణ సమస్యలు కలిగించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# సమిష్టి కృషితో రాణించిన టీమిండియా జట్టు

**వరుసగా రెండు విజయాలు**

ముంబై,మార్చి11: కేవలం 2 ఏళ్ల వ్యవధిలో కప్ గెలిచిన ఆనందం అంతా ఇంతా కాదు. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, బుమ్రా, ఇషాన్ కిషన్, శివమ్ దూబె, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, సిరాజ్‌లకు ఆ అవకాశం దక్కింది. 2024లో వెస్టిండీస్, అమెరికా వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భాగమైన వీళ్లందరూ.. 2026లో సొంతగడ్డపై మరోసారి కప్ అందుకొని మురిసిపోయారు. దక్షిణాఫ్రికాతో ఫైనల్లో సూర్యకుమార్ అద్భుతమైన క్యాచ్‌తో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. అదే సూర్య ఇప్పుడు భారత జట్టు కెప్టెన్‌గా జట్టుకు కప్ అందించాడు. బ్యాటర్‌గా పెద్ద ప్రభావం చూపకపోయినా.. కెప్టెన్‌గా అతడి ప్రణాళికలే జట్టును విజేతగా నిలిపాయి. లీగ్ దశలో అమెరికాపై జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు 49 బంతుల్లోనే 84 పరుగులు చేసి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఇక బుమ్రా గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏముంది. 2024లో 8 మ్యాచ్‌ల్లో 15





వికెట్లు తీసి జట్టు విజయంలో భాగమైన బుమ్రా.. ఈసారి సొంతగడ్డపై అదరగొట్టేశాడు. ఇంగ్లాండ్‌తో సెమీఫైనల్లో అతడు వేసిన స్పెల్‌ను వర్ణించేందుకు మాటల్లేవ్. ఈసారి టోర్నీలో 14 వికెట్లు పడగొట్టి ఉమ్మడి అత్యధిక వికెట్లు తీసిన వీరుడిగా నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో అద్భుతమైన బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఔట్ ఆఫ్ ది బాక్స్ అనే మాటకు సంజు శాంసన్‌ను ఉదాహరణగా చెప్పొచ్చు. అసలు ఇతడు తుది జట్టులోకి రాడు అనుకుంటే.. రావడమే కాదు అద్భుతమైన ఇన్నింగ్స్‌లో అదరగొట్టాడు సంజు. ఆరంభంలో ఒకటి, రెండు అవకాశాలే దక్కినా వాటిల్లోను విఫలమైన అతడు.. కీలక సమయాల్లో ఛాన్స్‌ను 100 శాతం వాడుకున్నాడు. 2024లో భారత జట్టులో ఉన్నా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన సంజు.. ఈసారి వెస్టిండీస్‌తో సూపర్-8 మ్యాచ్, ఇంగ్లాండ్‌తో సెమీస్, న్యూజిలాండ్‌తో ఫైనల్లో అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, శివమ్ దూబె ఆల్‌రౌండ్ ప్రదర్శనలతో సత్తా చాటారు. స్థిరంగా రాణించలేకపోయినా అవసరమైన ప్రతిసారీ వీళ్లిద్దరూ నిలబడ్డారు. దూబె మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు అండగా నిలిచాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో ఫైనల్లో (26 నాటౌట్), ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో (43)తో అతడు విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఫైనల్లో భారత్ తడబడిన వేళ అతడు పవర్ హిట్టింగ్‌తో స్కోరును 250కి తీసుకెళ్లాడు. పాండ్య, అక్షర్ సరైన సమయాల్లో స్ట్రైక్ చేస్తూ వికెట్లు తీశారు. మెరుపు ఫీల్డింగ్‌తో అదరగొట్టారు. ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో మ్యాచ్ చేజారిపోతున్న సమయంలో అక్షర్ పట్టిన క్యాచ్‌ల గురించి ఎంత చెప్పినా తక్కువే. 2024 అనుభవంతో ఈ ముగ్గురూ రాణించారు. గత రెండు కప్పుల్లో సిరాజ్, కుల్‌దీప్ యాదవ్‌లకు దక్కింది తక్కువ అవకాశాలే కానీ.. ఛాన్స్ వచ్చిన ప్రతిసారీ నిరాశపరచలేదు. అమెరికాపై సిరాజ్... పాకిస్థాన్‌పై కుల్‌దీప్ ప్రభావవంతంగా బౌలింగ్ చేశారు.

# సుడిగాలి సుధీర్ ..మూవీ గోట్





ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది.

సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మి సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, అడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ.

# ధోనీ ఈ సీజన్ అంతా ఆడుతాడు

**సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ప్రకటన**

చెన్నై,మార్చి11 ఐపీఎల్ 2026 సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే స్టార్ ప్లేయర్లంతా సన్నద్ధ మవుతున్నారు. అయితే ఐపీఎల్ అనగానే అభిమానుల్లో మెదిలేది ఒక్కటే ప్రశ్న.. క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ బరిలోకి దిగుతాడా? లేదా? చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీపైనే ఈసారి కూడా అందరి దృష్టి ఉంది. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సీజన్‌లో ధోనీ ఆడనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. 'ఎంఎస్ ధోనీ ఈ సీజన్‌లోనూ ఆడతాడు. అన్ని మ్యాచుల్లోనూ బరిలోకి దిగుతాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వినియోగిస్తారా? అంటే దాని గురించి నేనేం మాట్లాడలేను. అది క్రికెట్‌కు సంబంధించిన నిర్ణయం. స్టాఫ్ ఈ నిర్ణయం తీసుకుంటారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తీసుకునేది కాదు. బ్యాటర్‌గా ఆడతాడా? వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గానా? ఇంపాక్ట్ ప్లేయర్‌గానా? అనేది వారు డిసైడ్ చేస్తారు' అని స్పష్టం చేశారు. 'టీమిండియా వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గడం సంతోషంగా ఉంది. అందులో సీఎస్కే ప్లేయర్లు సంజు శాంసన్, శివమ్ దూబే అద్భుతంగా ఆడారు. వారి స్ఫూర్తితో ఐపీఎల్‌లో సీఎస్కే ఆటగాళ్లు ఉత్తమ ప్రదర్శన చేస్తారని భావిస్తున్నా. ఇక మా మ్యాచులన్నింటినీ చెన్నై వేదికగా ఆడతాం.



# పొరపాటు కామెంట్స్..మహేశ్ అభిమానులకు హరీష్ క్షమాపణలు



సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు దర్శకుడు హరీష్ శంకర్ క్షమాపణలు చెప్పాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రమోషన్స్ సమయంలో జరిగిన ఒక చిన్న పొరపాటు ఈ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ అభిమాని ఒకరు ఎక్స్ వేదికగా ఈ సినిమా మహేష్ బాబు రికార్డులను బద్దలు కొట్టాలనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ చేశారు. దీనికి హరీష్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేష్ బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ వివాదం ముదరడంతో హరీష్ శంకర్ వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. షూటింగ్ పనుల్లో మరియు సెన్సార్ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవకుండానే, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని ఆయన పేర్కొన్నారు. తనకు మహేష్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన నటించిన 'పోకిరి' సినిమా గురించి కూడా తాను ఎంతో పాజిటివ్‌గా మాట్లాడానని గుర్తుచేశారు. అంతేకాకుండా, రాజమౌళి- మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పెద్ద రికార్డులు సృష్టించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే బేషరతుగా క్షమాపణలు కోరుతున్నానని హరీష్ శంకర్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో తాను కావాలని ఇలాంటి వివాదాలు చేసే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు.

# జునైద్ ఖాన్‌తో సాయిపల్లవి జోడీ

**ఏక్ దిన్ ట్రైలర్ విడుదల**




బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందంవిడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

# టీమిండియాకు రూ. 24.25 కోట్లు

**న్యూజిలాండ్‌కు రూ.13.08 కోట్ల ప్రైజ్ మనీ**

ముంబై,మార్చి11( టీ20 ప్రపంచ కప్ 2026 విజేతగా టీమిండియా నిలిచిన సంగతి తెలిసిందే. వరుసగా రెండోసారి, ఓవరాల్‌గా మూడో సారి పొట్టి ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడి చరిత్ర సృష్టించింది. దీంతో భారత జట్టుకు బీసీసీఐ రూ.131కోట్ల భారీ నజరానాను ప్రకటించింది. ఐసీసీ కూడా టోర్నీ ప్రైజ్‌మనీ రూ.103 కోట్లకు సంబంధించిన పంపిణీ వివరాలను వెల్లడించింది. విజేతగా నిలిచిన టీమిండియాకు రూ.24.25 కోట్లు దక్కాయి.

ప్రైజ్ మనీ పంపిణీ ఇలా..

భారత్ (ఛాంపియన్): రూ. 24.25 కోట్లు

న్యూజిలాండ్ (రన్నరప్): రూ.13.08 కోట్లు

సౌతాఫ్రికా (సెమీ ఫైలిస్ట్): రూ.9.24 కోట్లు

ఇంగ్లండ్ (సెమీ ఫైనలిస్ట్): రూ.8.96 కోట్లు

సూపర్ 8లో నిష్క్రమించిన జట్లకు.. వెస్టిండీస్: రూ.4.95 కోట్లు

పాకిస్థాన్: రూ.4.80 కోట్లు

జింబాబ్వే: రూ.4.52 కోట్లు

శ్రీలంక: రూ.4.37 కోట్లు

లీగ్ స్టేజ్ జట్లకు..

అఫ్గానిస్తాన్, ఆస్ట్రేలియా, యూఎస్ఏ: తలో రూ.2.85 కోట్లు

స్కాట్లాండ్: రూ.2.56 కోట్లు,ఐర్లాండ్: రూ.2.50 కోట్లు,ఇటలీ, నెదర్లాండ్స్, యూఏఈ, నేపాల్: తలో రూ.2.35 కోట్లు,కెనడా, నమీబియా, ఒమన్: తలో రూ.2.06 కోట్లు అందనున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609